# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 28 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 171 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తెలంగాణ సీపీగెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

తెలంగాణ సీపీగెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ నేటినుండి ప్రారంభం కానుంది. ఈ మేకు ఉన్నత విద్యా మండలి ప్రకటన విడుదల చేసింది. తుది విడత కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ నవంబర్ 1వ తేదీ వరకు

మిగతా 2లో..

## అమ్రాపాలికి టూరిజం అథారిటీ సీఈఓ బాధ్యతలు

**ముగ్గురు అధికారులకు కీలక పోస్టింగులు..**

తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఐఏఎస్‌లకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ టూరిజం ఎండీ, టూరిజం అథారిటీ సీఈవోగా ఆమ్రపాలి కాటాను

మిగతా 2లో..

## త్వరలోనే ఎల్ఏసీ వద్ద భారత్, చైనా గస్తీలు మొదలు

దేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి



భారత్, చైనా దళాలు వాస్తవాధీన రేఖ వద్ద అతి త్వరలోనే గస్తీ మొదలు పెట్టనున్నాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆదివారం వెల్లడించారు. ఇటీవల ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 2020 నాటి పరిస్థితిని పునరుద్ధరించాలని నిర్ణయించారు. "2020 నాటికి ముందు పరిస్థితి వస్తుందని ఆశిస్తున్నాను. దెమ్‌చోక్, దెప్సాంగ్ వద్ద అప్పటి గస్తీ ఏర్పాట్లు పునరుద్ధరిస్తారని భావిస్తున్నా. దీనికి కొంత సమయం పట్టొచ్చు" అని ముంబయిలో ఆదివారం జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో పలు ఆంక్షలు తొలగిపోనున్నట్లు పేర్కొన్నారు. బోర్డర్ మేనేజ్‌మెంట్, ఉద్రిక్తతలను తగ్గించడం కోసం ఏర్పాటు చేసినట్లు జైశంకర్ వెల్లడించారు. కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో జరగబోయే

మిగతా 12లో..

## మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనా రెడ్డి ఇక లేరు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనా రెడ్డి ఇక లేరు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ తుది శ్వాస విడిచారు. ఇంద్రసేనా రెడ్డి యువకుడిగా ఉన్నప్పుడే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి యూత్ కాంగ్రెస్‌లో అంచెలంచెలుగా ఎదిగారు. యూత్ కాంగ్రెస్‌లో జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ

మిగతా 2లో..



# యాదవులను రాజకీయంగా ప్రోత్సహిస్తా..

శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు

అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది

ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దాం

మూసీని జీవనదిగా మారుస్తా

మూసీని జీవనదిగా మార్చే బాధ్యత మాదే

సదర్ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

యాదవులు రాజకీయంగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ సదర్ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మం వైపు నిలిచే యాదవులకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత తమ ప్రభుత్వానిదేనని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మరింత పెంచటం ద్వారా దీనిని విశ్వనగరాల సరసన నిలుపుతామని ప్రకటించారు. మూసీ నిర్వాసితులకు అండగా నిలవటంతో బాటు దానిని జీవనదిగా మార్చుతామని సీఎం ప్రకటించారు.

మిగతా 2లో..

## మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుంది

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది భోజనశాల, లేడీస్ లాంజ్, స్త్రీ టీ క్యాంటీన్ లను ప్రారంభించారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుందని, ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలు గా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు 25 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని ఆయన అన్నారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడంతో పాటు వారు వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన సంపూర్ణ సహకారం, ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుంది. ఆర్టీసీలో డ్వాక్రా సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి.. ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి, దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకువచ్చి మహిళలను భాగస్వాములు చేయాలని ప్రణాళికలు తయారు చేయిస్తున్నామని, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా అధికారులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. రాష్ట్రంలోని మహిళలను ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మిలుగా కొలుస్తున్నదని, ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించే రవాణా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నదని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యత అప్పగించామని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకొని బలపడితే వారి కుటుంబం బలపడుతుందని ప్రజా ప్రభుత్వం భావిస్తున్నది అన్నారు.

# రాజ్‌పాకాల సోదరుడి విల్లాలో సోదాలు..

ఫామ్‌హౌస్‌లో 7 లీటర్ల మద్యం స్వాధీనం

## భారాస నేతల అరెస్టు

రాజకీయంగా ఎదుర్కోలేకే కేసులు

- ప్రశాంత రాష్ట్రంలో అశాంతి
- రేవ్‌పార్టీ అంటూ పైశాచిక ఆనందం
- కుట్రలకు బెదరం పోరాటం ఆపం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మాజీ మంత్రి కేటీఆర్‌పై బురదజల్లడం ఆపండి
- కేటీఆర్ బావమరిదిపై డ్రగ్స్ కేసంటూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు
- జన్వాడ ఫామ్ హౌజ్ రేవ్ పార్టీ ఘటనపై డీజీపీకీ కేసీఆర్ ఫోన్?



రాయదుర్గం ఓరియన్ విల్లాస్‌లోని రాజ్ పాకాల సోదరుడు రాజేంద్రప్రసాద్ విల్లాలో తనిఖీల సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు, భారాస నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విల్లాలోకి వెళ్తోన్న ఎక్సైజ్ అధికారులను భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సెర్చ్‌వారెంట్ లేకుండా ఎలా తనిఖీలు చేస్తారని వాగ్వాదానికి దిగారు. దీంతో మాగంటి గోపీనాథ్, వివేకానంద, బాల్క సుమన్ సహా పలువురు భారాస నేతలను అరెస్టు చేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారులు రాజేంద్రప్రసాద్ విల్లాలో సోదాలు నిర్వహించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో మద్యం పార్టీకి ఆతిథ్యం ఇచ్చారన్న కారణంతో రాయదుర్గంలోని రాజ్‌పాకాల ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఓరియన్ విల్లాలో రాజ్ పాకాల ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించేందుకు అక్కడికి వెళ్లారు. విల్లాకు తాళం వేసి ఉండటంతో ఎక్సైజ్ సిబ్బంది కాసేపు వేచి చూశారు. సమీపంలోని మరో విల్లాలో ఉన్నారని సమాచారం రావడంతో అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఈలోగా భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్న భారాస నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని రగిల్చింది ఎవరు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల పోలీసులు, ఏఈవోలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని అని ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా నిలదీశారు. 'ప్రశాంత రాష్ట్రంలో అశాంతిని రగిల్చింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలు కాదా? రేవంత్‌రెడ్డి అనాలోచిత విధానాలు కాదా?

మిగతా 2లో..

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

హైదరాబాద్: తెలంగాణలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్-1 మెయిన్స్

మిగతా 12లో..



## హైదరాబాదులో క్రాకర్స్ షాపులో అగ్నిప్రమాదం..

**చుట్టుపక్కలకు ఎగసిపడ్డ మంటలు!**

సమయం రాత్రి వేళ 9.00 గంటలు కావస్తోంది. అందరూ దుకాణాలు మూసివేసే క్రమంలో ఉన్నారు. ఒక్కసారిగా ధాం.. ధాం.. ధాం అంటూ శబ్దాలు. దీనితో ఏమి జరుగుతుందో తెలియని దిక్కుతోచని స్థితిలో అక్కడి ప్రజలు భయాందోళన గురయ్యారు. చివరికి అసలు విషయం తెలుసుకున్న ప్రజలు అక్కడి నుండి పరుగులు తీశారు. దీపావళి పండుగ రాబోతుంది. అందుకే టపాసుల వ్యాపారం నిర్వహించే వ్యాపారస్తులు ఇప్పటికే

మిగతా 12లో..

## దేశంలో పెరుగుతున్న పన్ను చెల్లింపుదారుల సంఖ్య

ఎస్‌బీఐ కీలక రిపోర్ట్ వెల్లడి!

ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సంఖ్య భారీగా పెరుగుతోంది. 2013 ఆర్థిక సంవత్సరంలో మిలియనీర్ పన్ను చెల్లింపుదారుల సంఖ్య 44 వేలు మాత్రమే కాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2.2 లక్షలకు చేరుకుంది. కేవలం 10 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ధనికులపై సంపదను కురిపించింది.

మిగతా 12లో..

## రైతుబంధు ఇవ్వడంలేదు..

**రైతుబంధు ఉందో, లేదో తెలియదు**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు




రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలవుతోంది పూర్తిగా పాలన గాడి తప్పింది ఆర్థిక వ్యవస్థ గందరగోళంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర లక్ష్య సాధన అంశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి అనేక ప్రగల్భాలు పలికి గద్దేనెక్కి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసారని, 10నెలల కాంగ్రెస్ 10ఏళ్ల బీఆరెస్ పాలన దొందు దొందే రెండు పార్టీల పాలన ఒక్కటే అని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలకు రెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉంది. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. రూ. 5, రూ. 10 లక్షల

మిగతా 12లో..

# సంపాదకీయం

## నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కుడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పొలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటానంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

## మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనా రెడ్డి ఇక లేరు

మొదటిపేజీ తరువాయి..

పనిచేశారు. ఆ క్రమంలోనే ఆయనకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుటుంబంతోనూ సన్నిహిత సంబంధాలు ఉండేవని చెబుతారు. ఇంద్రసేనా రెడ్డి మృతిపై కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఇందిరా గాంధీ తనయుడు సంజయ్ గాంధీతో కలిసి పనిచేసిన నాయకుడిగానూ ఇంద్రసేనా రెడ్డిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుర్తుచేసుకుంటున్నాయి. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలోనూ ఇంద్రసేనా రెడ్డి చురుకుగా వ్యవహరించారు.

## మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు. దమ్ముంటే మూసి ప్రక్షాళనపై చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని వారు హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునర్జీవనానికి మద్దతుగా అడ్డగూడూరు మండలం మానాయికుంట వద్ద కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించింది. ఈ యాత్రలో భువనగిరి పార్లమెంటుసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం పాల్గొన్నారు. వేలాది మందితో కలిసి మానాయకుంట నుంచి మూసీ బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మూసీ ప్రక్షాలను కొనసాగించాలని ప్లకార్డులతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు.

మూసీ నదిలో కలిసే వ్యర్థాలు, కలుషితాలతో పరివాహక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన చేయలేదని.. ఇసుక ప్రక్షాళన మాత్రమే చేశారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎవరు అడ్డుపడిన మూసీ ప్రక్షాళన మాత్రం ఆగదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మూసీ పునర్జీవంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు.

మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాలు మూసీ పునర్జీవంను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. మూసీ పునర్జీవనంపై ప్రజల మద్దతు కోసం పెద్ద ఎత్తున సదస్సులు నిర్వహిస్తామని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. లక్ష మంది రైతులతో బహిరంగ సభలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ నేతలు ఇక్కడనేమో రాజకీయం , ఢిల్లీలో గొప్పలు చెప్పున్నారని ఎంపీ చామల అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది..

# యాదవులను రాజకీయంగా ప్రోత్సహిస్తా..

మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పలువురు నేతలు పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలో అనాదిగా సదర్ ఉత్సవాలను అత్యంత వైభవంగా యాదవ సోదరులు నిర్వహించటం సంతోషకరమని, ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతిలో భాగమని ముఖ్యమంత్రి



గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని తాము విపక్షంలో ఉండగా, ప్రకటించామని, ఇకపై ఏటా ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని సభా వేదిక నుంచే అధికారులకు ఆదేశాలిచ్చారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలోనూ సదర్ సమ్మేళనం గొప్పతనాన్ని ప్రచారం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని కొనియాడారు.యాదవ సోదరులు రాజకీయంగా వచ్చిన అవకాశాలను మరింతగా అందిపుచ్చుకోవాలని సీఎం పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నుంచి బరిలో నిలిచిన అంజన్ కుమార్ యాదవ్‌ను గెలిపించుకుని ఉంటే, నేడు ఆయన రాష్ట్ర మంత్రిగా ఉండేవారని వ్యాఖ్యానించారు. ఆయన ఆ ఎన్నికలలో గెలవకున్నా.. కాంగ్రెస్ పార్టీ ఆయన కుమారుడైన అనిల్ కుమార్ యాదవ్ సేవలను గుర్తించి, యాదవ సామాజిక వర్గ ప్రతినిధిగా రాజ్యసభకు ఎంపికచేసిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారని, ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశు గ్రాసాన్ని పెంచుకునేవారని సీఎం గుర్తుచేశారు. మూసీ మురికి కూపంగా మారిన తర్వాత ఆ ప్రభావం వల్ల నగరంలో పశుసంపద కూడా బాగా తగ్గిపోయిందని వ్యాఖ్యానించారు. అనేక సమస్యలకు పరిష్కారంగా తమ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. మురుగులో జీవించే అక్కడి ప్రజల జీవితాలను మెరుగుపరచటమే గాక ఈ నదిని తిరిగి జీవనదిగా మార్చుతామని ప్రకటించారు.చరిత్రలో ధర్మం వైపు నిలబడిన వారే అంతిమంగా విజయాన్ని సాధించారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. నాడు కౌరవుల దుర్మార్గాలను సరిదిద్దాలని శ్రీకృష్ణ పరమాత్మ ఎంతో శ్రమించాడని, కానీ వారు ఆయన మాట వినకపోవటంతో ధర్మమార్గంలో నడిచే పాండవుల పక్షాన నిలిచారని, ఆ ధర్మమూర్తి పాండవుల పక్షాన నిలవటం వల్లనే కురుక్షేత్ర సంగ్రామ భూమిలో విజయం పాండవులను వరించిందని పేర్కొన్నారు. యాదవ సోదరులంతా ధర్మమార్గంలో నిలిచి, మంచిని పాడు చేయాలనే శక్తుల మీద పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా..'మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం.. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడండి.. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ది. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం. యాదవ సోదరులు అవాకాశాలను అందిపుచ్చుకోవాలి.. ఆనాడు ముషీరాబాద్ లో అంజన్ అన్నను గెలిపించి ఉంటే.. మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్ కు రాజ్యసభ ఇచ్చాం.. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు.. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది.. యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దాం..' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# రాజ్‌పాకాల సోదరుడి విల్లాలో సోదాలు..

మొదటిపేజీ తరువాయి..

డిజిటల్ సర్వే పేరుతో ఏఈవోల మీద వేటు! పనిభారంపై ప్రశ్నించినందుకు పోలీసులపై వేటు! ఇప్పుడు తెలంగాణ ప్రతి మనిషి ఆలోచిస్తున్నది. ఎట్లుండె తెలంగాణ! ఎట్లాయె తెలంగాణ!!' కేటీఆర్ అన్నారు. చేసిన వాగ్దానాలు నెరవేర్చలేక ప్రజల పక్షాన పోరాడుతున్న తమను వేధిస్తూ అక్రమ కేసులు బనాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక అలాంటి తప్పుడు మార్గాలను అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు. గృహ ప్రవేశం దావత్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారంతో పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. ధైర్యముంటే శాసనసభ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. చావుకు తెగించి వచ్చినవాళ్లం.. వెనక్కు తగ్గం.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చెండాడుతూనే ఉంటాం అని స్పష్టంచేశారు.హైదరాబాద్‌లోని ఓరియన్ విల్లాస్ వద్ద సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల ఇంటి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసులో విచారణ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత వెల్లడించారు. ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చామన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వహించినట్లు తెలిపారు. " కర్ణాటక లిక్కర్‌తోపాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నాం. ఏడు లీటర్ల మద్యాన్ని సీజ్ చేశాం. రాజ్ పాకాల పరారీలో ఉన్నారు. విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి." అని సీఐ శ్రీలత పేర్కొన్నారు.

దీపావళి సందర్భంగా రాజ్ పాకాల బంధువులకు పార్టీ ఇచ్చారని అంతే తప్ప రేవ్ పార్టీ నిర్వహించారనడం సరికాదని భారాస నేత బాల్క సుమన్ మీడియాకు తెలిపారు. బంధువులతో కలిసి వేడుక నిర్వహించుకుంటే రేవ్ పార్టీ అంటూ వార్తలు రాయడం సమంజసం కాదన్నారు. రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. " మాజీ మంత్రి ఇంటికి ఎక్సైజ్, పోలీసులు నేరుగా వచ్చారు. సీఎం ఆదేశాలతో కేటీఆర్‌పై కుట్రకు ప్రయత్నం జరిగింది. పార్టీ జరిగింది ఫాంహౌజ్‌లో కాదు.. ఇంట్లో. రాజ్ పాకాల ఇటీవల గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా బంధువులకు పార్టీ ఇచ్చారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇది" అని విమర్శించారు. మరోవైపు ఓరియల్ విల్లాస్ వద్దకు భారీగా చేరుకున్న భారాస నేతలు కార్యకర్తలు ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆదివారం జన్వాడలో తన బావమరిది రాజ్ పాకాల ఇంటిపై పోలీసులు నిర్వహించిన సోదాలపై కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. గత పదకొండు నెలలుగా తెలంగాణలో నెలకొని ఉన్న పరిస్థితులు, ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి వరుస వైఫల్యాలు, నూరు రోజుల్లో చేస్తానన్న ఆరు గ్యారంటీలు కావచ్చు, మూసీ కుంభకోణం కావచ్చు, రేవంత్ బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్లు కావచ్చు, వారు చేస్తున్న వివిధ సివిల్ సైప్లె స్కామ్ కానీ, వరుసగా జరుగుతున్న వైఫల్యాలను ఎండగడుతూ ఈ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా వ్యవహరిస్తున్నాం. ఎక్కడా భయపడకుండా, జంకకుండా, రాజీలేకుండా, ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా అన్నింటినీ తట్టుకుంటూ మా నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ నేర్పిన ఉద్యమబాటలో నడుస్తూ వచ్చాం. రాజకీయంగా సమాధానం చెప్పే సమర్థత లేదు. మేము లేవనెత్తే ప్రశ్నలకు వివరణాత్మకంగా, ప్రజలను సంతృప్తి పరిచే విధంగా సమాధానం చెప్పే పరిస్థితి అంతకంటే లేదు. అందుకే మమ్మల్ని ఎదురోలేక ఇవాళ మా కుటుంబ సభ్యుల మీద, మా బంధువుల మీద కేసులు బనాయించి మా మానసిక ట్కస్థైర్యాన్ని దెబ్బతీయాలని, ఆత్మస్థైట్కర్యాన్ని దెబ్బ తీయాలనే కుట్రతో, మా గొంతు నొకాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లున్నది. నేను కాంగ్రెస్ నాయకత్వానికి.. అది రేవంత్‌రెడ్డి కావచ్చు, రాహుల్‌గాంధీ కావచ్చు.. వారికి చెప్పేదొకటే, మేము ఉద్యమంలో నుంచి వచ్చిన వాళ్లం. మీరు పెట్టే కేసులకు, మీరు చేసే ఈ చిల్లర ప్రయత్నాలకు భయపడేవాళ్లం అంతకంటే కాదు. ప్రాణాలకు తెగించి కొట్లాడుతాం. తెలంగాణ కోసం ఉద్యమంలోకి వచ్చినరోజే చావుకు తెగించి వచ్చాం అని కేటీఆర్ చెప్పారు. నిన్నటి నుంచి ఈ రోజు వరకు, దాదాపు 22గంటలపాటు ఒక ప్రహసనంలా తనిఖీలు చేస్తున్నారు. నేను అడుగుతున్నా.. తెలంగాణలో ఒక కుటుంబం తన కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసి దావత్ చేసుకోవడం తప్పా? దసరాకు, దీపావళికి ఇంట్లో దావత్ చేసుకోవడం కూడా తప్పేనట, దానికి కూడా పర్మిషన్ తీసుకోవాలని అడుగుతున్నారు. రాజ్ పాకాల పది పదిహేను రోజుల క్రితం జన్వాడలోని రిజర్వు కాలనీలో ఇల్లు కట్టుకొని అక్కడికి వెళ్లాడు. వాస్తవానికి అది ఫామ్‌హౌస్ కాదు. రాజ్ పాకాల ఉండే ఇల్లు. ఆయన గృహప్రవేశం చేశాడు కాబట్టి బంధుమిత్రులను పిలిచారు. అది గృహప్రవేశం దావత్. దసరా, దీపావళి సందర్భంగా చేసుకున్న ఫ్యామిలీ ఫంక్షన్ అది. కానీ కొందరు దాన్ని సోషల్ మీడియాలో రేవ్ పార్టీ అని పేర్కొంటూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అందులో 70సంవత్సరాల వయసున్న మా అత్తగారు సహా రెండు, నాలుగు, ఏడేళ్ల వయసున్న చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భోజనం చేస్తుంటే, అందులో మద్యం కూడా ఉండొచ్చు. బంధుమిత్రుల ఫంక్షన్‌ను రేవ్ పార్టీ అని పైశాచిక ఆనందం పొందుతున్నారు. పురుషులు, మహిళలు ఉన్నట్టు సోషల్ మీడియాలో చెబుతున్నారు. వారు పురుషులు, మహిళలు కాదు.. వాళ్లు భార్యా భర్తలు, కుటుంబ సభ్యులు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా, ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్ పార్టీ అనడం ఏమిటి? కుటుంబ సభ్యుల ఫంక్షన్‌ను భూతద్దంలో పెట్టి అధికారంలో ఉన్న కొందరు ప్రజల్లో అనుమానాలు తలెత్తేలా వ్యవహరిస్తున్నారు. 22గంటలు శోధించి, పరిశోధించి కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా చేశారు. సోదాల్లో డ్రగ్స్ దొరకలేదని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్నిఫర్ డాగ్స్‌తో కూడా శోధించారు. ఏమీ దొరకలేదు. యూరిన్ టెస్ట్ చేసినా ఏమీ దొరకలేదు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడబలుక్కొని దూషిస్తున్న నా బావమరిదికి కూడా నెగెటివ్ వచ్చింది. అయినా పురుషులు, మహిళలు అని, డ్రగ్స్ అని, రేవ్ పార్టీ అని అసత్య ప్రచారం చేయడం దుర్మార్గం. 13మందికి నెగెటివ్ వస్తే ఒక్కరికి మాత్రం పాజిటివ్ వచ్చింది. ఆయన డ్రగ్స్ ఎక్కడ తీసుకున్నాడో తెలియదు. దాన్ని దర్యాప్తు చేయాల్సింది పోయి రకరకాలుగా అసత్య ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమో రాష్ట్రం ఆలోచించాలి. అని కేటీఆర్ సూచించారు. రాజకీయంగా



ఎదుర్కోలేకే తమ బంధువులపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కుట్రలతో తమ గొంతు నొక్కలేరన్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "మూసీ కుంభకోణం, వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలు, బావమరిదికి ఇచ్చిన కాంట్రాక్టు వ్యవహారంతో పాటు అనేక స్కామ్‌లను భారాస బయటపెడుతోంది. మా ప్రశ్నలకు రాజకీయంగా సమాధానం చెప్పలేక కుట్రలకు తెరలేపారు. మా ధైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక.. మా కుటుంబ సభ్యులు, బంధువులపై కేసులు బనాయిస్తున్నారు. కుట్రలు చేసి మా గొంతునొక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇదంతా చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో అడుగుపెట్టిన రోజే చావుకు తెగించి వచ్చాం.ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తేలేదు. దాదాపు 22 గంటలుగా మా బంధువుల ఇళ్లలో ప్రహసనంలా సోదాల కార్యక్రమం కొనసాగిస్తున్నారు. నా బావమరిది రాజ్ పాకాల ఉంటున్న సొంత ఇంట్లో దీపావళి పండుగ సందర్భంగా దావత్ చేసుకోవడం తప్పా? గృహ ప్రవేశం సందర్భంగా బంధువులను పిలిచి దావత్ ఇచ్చారు. కొందరు రేవ్‌పార్టీ అని ఇష్టమొచ్చి మాట్లాడుతున్నారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా? వృద్ధులు, చిన్న పిల్లలతో సహా కుటుంబం మొత్తం బంధుమిత్రులతో కలిసి ఉంటే దాన్ని రేవ్ పార్టీ అని ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. పార్టీలో అసలు డ్రగ్స్ దొరకలేదు. ఆ వ్యక్తి ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకున్నాడో తెలియదు. చేతనైతే రాజకీయంగా తలపడండి.. ఇచ్చిన హామీలపై దృష్టి సారించండి" అని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు.. %ఇ% ద్వారా స్పందించారు. తాను చెప్పాలనుకున్నది బలంగా చెప్పారు. ఆయన ఏమన్నారంటే.. "మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై బురదజల్లడంలో భాగంగానే కేటీఆర్ బావమరిదిపై డ్రగ్స్ కేసంటూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు ఇది పరాకాష్ట. ప్రజల దృష్టి మళ్లించేందుకు సృష్టించేందుకే జన్వాడ ఫాంహౌజ్‌లో డ్రగ్స్ పార్టీలు జరిగాయంటూ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తోంది. రాజ్ పాకాల నివాసంలో ఫ్యామిలీ ఫంక్షన్ ఉన్నదని ముందుగానే ప్రభుత్వ పెద్దలకు తెలుసు. గత రెండు రోజుల నుంచి రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం శని, ఆదివారాల్లో బాంబులు పేలుతాయని అనడం, చెప్పినట్లుగానే ఇళ్లపై దాడులు చేయడం చూస్తే, ముందస్తు ప్రణాళికగా ఇది ప్రభుత్వం రూపొందించిన స్కెచ్ అని స్పష్టం అవుతోంది. ఫ్యామిలీ ఫంక్షన్‌పై దాడిచేసి దాన్ని రేవ్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. వృద్ధులు, చిన్నపిల్లలు, భార్యాభర్తలు ఉన్న ఫ్యామిలీ ఫంక్షన్‌ను డ్రగ్స్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి గానీ ఆ ఫ్యామిలీ ఫంక్షన్‌కి వెళ్లకపోయినా వెళ్లినట్టు చిత్రీకరించడం గర్హనీయం. కేటీఆర్ వ్యక్తిత్వాన్ని, ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరేమీ కాదు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగవద్దని, నిజాయితీగా ఉన్నది ఉన్నట్టు చెప్పాలని, వ్యవస్థపై అపనమ్మకం కలిగేలా ప్రవర్తించవద్దని నా విజ్ఞప్తి. రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుంచి దృష్టిమళ్లించేందుకే ఈ డ్రామా ఆడుతున్నారు. రాజకీయాల్లో నేరుగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని చీప్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాను. ఇటు హరీశ్ రావు, అటు మాజీ సీఎం కేసీఆర్ కూడా పోలీసుల తీరును తప్పుపడుతున్నారు. పోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్లుగా వారి వాదన కనిపిస్తోంది. కేసీఆర్ సైతం.. ఏకంగా డీజీపీకి కాల్ చేసి సీరియస్ అయ్యారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల, ఆయన సోదరుడు శైలేంద్ర ఇళ్లలో సోదాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారన్న కేసీఆర్... వెంటనే సోదాలు ఆపాలని కోరినట్టు సమాచారం. కేసీఆర్ డీజీపీ జితేందర్ కి ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలుస్తోంది. సెర్చ్ వారెంట్ లేకుండా దౌర్జన్యంగా ఇంట్లోకి వెళ్లి సోదాలు ఎలా నిర్వహిస్తారని కేసీఆర్ డీజీపీని ప్రశ్నించినట్లు సమాచారం. వెంటనే సోదాలు నిలిపేయాలని కేసీఆర్ కోరినట్లు వార్తలొస్తున్నాయి. ఇదిలావుంటే, మరోవైపు రేవ్ పార్టీ ఘటన అనంతరం రాజ్ పాకాల కనిపించకపోవడంతో పోలీసులు ఆయన ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే రాయదుర్గంలోని రాజ్ పాకాలతో పాటు ఆయన సోదరుడు శైలేంద్ర ఇళ్లలో సోదాలు నిర్వహించేందుకు పోలీసులు వెళ్లారు. అక్కడికి ముందే చేరుకున్న బీఆర్ఎస్ నేతలు వివేకానంద, బాల్క సుమన్, మాగంటి గోపీనాథ్ తదితరులు పోలీసులను అడ్డుకోగా పోలీసులు వారిని అరెస్ట్ చేసి తమ పని తాము చేసుకుపోయారు. రేవ్ పార్టీలో భారీగా దేశీ, విదేశీ మద్యం పట్టుబడటంతో ఎక్సైజ్ పోలీసులు కూడా సైబరాబాద్ పోలీసులతో కలిసి ఈ సోదాల్లో పాల్గొంటున్నారు. మొత్తానికి తెలంగాణలోనే కాకుండా ఇవాళ దేశమంతటా ఈ న్యూస్ టాప్ హెడ్ లైన్స్‌లోకి ఎక్కింది.

## అమ్రాపాలికి టూరిజం అథారిటీ సీఈఓ బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి..

నియమించారు. వైద్యారోగ్యశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణ, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా వాణీమోహన్‌ను ప్రభుత్వం నియమించింది. కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి బాధ్యతలు వాణీ ప్రసాద్‌కు ప్రభుత్వం అప్పగించింది. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా కరుణకు అదనపు బాధ్యతలు కూడా అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ పేర్కొన్నారు. అయితే మరో ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోస్‌కు మాత్రం ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని డీఓపీటీ పలువురు అధికారులను ఆదేశించింది. దీంతో ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులను క్యాట్, తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఊరట లభించకపోగా, ఏపీ ప్రజలకు సేవ చేయాలని లేదా అని క్యాట్ ప్రశ్నించింది. దీంతో ఐదుగురు ఐఏఎస్‌లు ఏపీకి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యి ఏపీలో రిపోర్టు చేసిన ప్రశాంతికి మాత్రమే పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం, మిగిలిన నలుగురి పోస్టింగ్‌లను పెండింగ్‌లో పెట్టింది. దీంతో మళ్లీ ఇంటర్‌స్టేట్ డిప్యూటేషన్‌పై తెలంగాణకు వెళ్తారని ప్రచారం జరిగింది. మరోవైపు సీఎంవోలో కీలక పదవి, డిప్యూటీ సీఎం పేషీలోకి ఆమ్రపాలి అని, జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉ ఒదని ప్రచారం జరిగింది. అయితే చివరికి టూరిజం బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

## తెలంగాణ సీపీగెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. అలాగే ధ్రువపత్రాల పరిశీలన కూడా నవంబర్ 1వ తేదీనే ఉంటుంది. నవంబర్ 1వ తేదీ నుంచి 4 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 4వ తేదీన వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవచ్చు. ఇక తుది విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ నవంబర్ 8న ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు నవంబర్ 12వ తేదీలోపు ఆయా కాలేజీల్లో స్వయంగా వెళ్లి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఉస్మానియా, తెలంగాణ, కాకతీయ, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ, మహిళా యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూహెచ్ పరిధిలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ ర్యాంకు ఆధారంగా అడ్మిషన్లు కల్పిస్తాయనే సంగతి తెలిసిందే.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచర్ ట్రైనింగ్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ అయ్యింది. అక్టోబర్ 28వ తేదీ నుంచి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నవంబర్ 1వ తేదీతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల గడువు పూర్తవుతుంది. నవంబర్ 1 నుంచి 4వ తేదీలోపు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 4వ తేదీన వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవచ్చు. నవంబర్ 8వ తేదీ సీట్లు కేటాయింపు ఉంటుంది. ఇక ఈ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు నవంబర్ 12వ తేదీలోగా సీట్లు పొందిన కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.తెలంగాణ రాష్ట్రంలో అవసరం లేని చోట ఉన్న టీచర్ పోస్టులను తొలగించి అవసరమున్న చోటకు మార్చేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి శనివారం (అక్టోబరు 26) ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్రంలో పలు పాఠశాలలను ఉన్నతీకరించిన సంగతి తెలిసిందే. అంటే ప్రాథమిక నుంచి ప్రాథమికోన్నత, ప్రాథమికోన్నత నుంచి ఉన్నత పాఠశాలలుగా విద్యాశాఖ రూపకల్పన చేసింది. అలాంటి చోట్ల విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ టీచర్లను కేటాయించాలంటే పోస్టులు లేవు. అలాంటి స్కూళ్లను దృష్టిలో ఉంచుకొని ఇటీవల డీఎస్సీ 2024లో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు కేటాయించారు. ఈ నేపథ్యంలో డీఈవోలు సమర్పించిన జాబితా మేరకు మొత్తం 870 ఉపాధ్యాయులను పాఠశాలలకు మారుస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):
రామకృష్ణాపూర్ పట్టణంలోని చైతన్య హై స్కూల్ నందు 2001-2002 విద్యా సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆర్కె సిఓఏ



క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. వాట్సాఫ్ వేదికగా ఇరవై రెండు ఏళ్ల తర్వాత చదువుకున్న వారందరినీ కలుసుకుని ఆనందంగా గడిపారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. చిన్ననాటి మిత్రులు తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లర్లు, ఆడిన ఆటలు, గడిచిన మధురమైన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో హెడమాస్టర్ అర్జయ్య, ఉపాధ్యాయులు రాజమల్లు, కుమార్, సురేందర్, ఒడ్నాల శ్రీనివాస్, పద్మజ, నయోమి, యోహాను, శంకర్, శ్రీనివాస్ లను ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మానవత్వం చాటుకున్న బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):





మంచిర్యాల జిల్లా బొక్కల గుట్ట దగ్గర ప్రమాదవశాత్తు ఆటో బోల్తా బోల్తాపడడి పలువురికి గాయాలు కావడంతో అటువైపుగా వెళ్తున్న బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంటనే స్పందించి వారి దగ్గరికి వెళ్లి, అంబులెన్స్ కి కాల్ చేసి, క్షతగ్రతులను హాస్పిటల్ కి తరలించారు. వారితో పాటు బెల్లంపెల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మరియు నూనెటి సత్యనారాయణ ఉ

## ఆసిఫాబాద్ మండల పాస్టర్స్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

ప్రజాజ్యోతి న్యూస్, కాఘజ్ నగర్ రూరల్ :
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బెతేల్ ప్రార్థన మందిరం లో ఈరోజు అక్టోబర్ 27న నియోజకవర్గ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అసిఫాబాద్ మండల కమిటీ



ఎన్నిక చేయడం జరిగింది జరిగిన ఎన్నిక మీటింగులో సీనియర్ దైవ సేవకులు నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొని ప్రేమ పూర్వక సంభాషణ పవిత్ర గ్రంథ పఠణ ప్రార్థనలు చేసి ఆసిఫాబాద్ మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది మండల గౌరవ అధ్యక్షులుగా రెవ.కే.జాషువా, మండల అధ్యక్షులుగా రెవ.ఆర్.ఎం. విల్సన్, ఉపాధ్యక్షులుగా రెవ.పి .జాన్ పాల్, కార్యదర్శిగా రెవ.ఆర్.ప్రిన్స్ సుప్రీం , ఉప కార్యదర్శిగా రెవ.యు.నిరీక్షణ కోశాధికారిగా రెవ.బి. రాజు లను ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది.

## స్మశాన వాటికను రక్షించుకుంటాం

మందమర్రి , అక్టోబర్ 27 ( ప్రజాజ్యోతి ) :
మందమర్రి యాపల్ ప్రాంతంలోని స్మశానవాటికను కబ్జా చేయడం హేయమైన చర్యగా ఆరోపిస్తూ ఎనిమిదోవ వార్డ్ ప్రజలు పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిదోవ వార్డ్ ప్రజలు మాట్లాడుతూ కేకే ఓసి సమీపంలోని స్మశానవాటిక కబ్జా చేసేందుకు నాలుగు నెలల క్రితం పుస్కూరి పవన్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ట్రాక్టర్లతో చదును చేయడంతో సమాధిలను కోల్పోయామని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. ఫిర్యాది దారుడు అయిన మారం రామకృష్ణ స్థానిక భూస్వామితో ఇటీవల జరిగిన లోక్ అదాలత్ సంధి కుదిరించుకోవడం జరిగిందని ఆరోపించారు. స్మశానవాటికను రక్షించేందుకు ప్రజలు పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వనం నరసయ్య, బోరిగం వెంకటేశు, రాకేష్, రాచర్ల గణేష్, రాచర్ల రవికుమార్, బండి శంకర్ గౌడ్, జెక్కని సత్యం, సారంగపాణి, ఎస్ సంతోష్, బి కుమార్, కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద దోపిడీ విదానాలకు ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే

### ఎం సి పి ఐ (యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అధ్యక్షతన ప్రస్తుత రాజకీయాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో వారి స్మారక స్థూపం వద్ద వారి చిత్రపటానికి పార్టీ,ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాజిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సభ అధ్యక్షులు పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఆకలి, దారిద్రం. నిరుద్యోగం. ఆత్మహత్యలు,అత్యాచారాలు, హింసతోపాటు కుల-మత బేధాలు, ప్రాంతీయ తత్వాలను పాలకవర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తూ సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషించిందని,ఆర్ఎస్ఎస్ భావజాలంతో మూడోసారి కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి కూడా తన మత భావాజాలన్నీ పెంపొందించుకుంటూ మైనార్టీ మతాలపై,దళిత,గిరిజన, అట్టడుగు వర్గాలపై మనువాద పాలన పేరుతో దాడులకు పూనుకుంటూ వస్తుందని,గత పాలకవర్గం లాగానే కార్పొరేట్, పెట్టుబడుదారి వర్గాలకు దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని ,తన మతోన్మాద పెట్టుబడుదారి,ఆర్థిక విధానాలను ప్రశ్నించిన వారిపై పాసీజంతో దురాహంకారపూరితమైన ఉన్మాదా చర్యలకు పూనుకుంటుందని,ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ, లాంటి స్వతంత్ర వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను కలుషితం చేస్తుందని,భారత రాజ్యాంగం,ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదని,ఒకే దేశం,ఒకే మతం,ఒకే భాష అంటూ ఒకే ఎన్నికల పేరుతో జమిలి ఎన్నికల విధానానికి ఒడిగట్టి ప్రజాస్వామ్య విలువలను,రాజ్యాంగ విలువలను సమాధి చేస్తుందని, అనేక ఆంక్షల నేపథ్యంలో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ కూడా రాష్ట్ర అభివృద్ధి పేరుతో కేంద్రంలోని బిజెపి చేసిన తప్పుడు చట్టాలను ప్రజా వ్యతిరేక విధాలను లపరుస్తున్నాయని,కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న పాసిస్ట్,మనువాద విధానాలకు, సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి వర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గదిశగా, తరతరాలుగా అసమానలతో అణిగిమనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ ఆర్థిక




సామాజిసమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని సాదించేందుకు ఎంసిపిఐ (యు) పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మండల కార్యదర్శి సతీష్,మహిళ సమాఖ్య నాయకులు కాంపల్లి రాధ,దుర్గం లక్ష్మి, కామెర పద్మ,యువజన,విద్యార్థి నాయకులునరేష్,శేఖర్, సాయి,రాం,మహేష్,ఆకాష్,అరుణ్ వివిధ మండలాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సదర్ కార్యక్రమానికి హాజరైన బండి ప్రభాకర్

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి)
టిపిసిసి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్





యాదవ్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ టి ఆర్ స్టేడియంలో నిర్వహించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన సదర్ కార్యక్రమానికి యాదవ్ సంఘం రాష్ట్ర నాయకులు,టిపిసిసి సెల్ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్,బెల్లంపల్లి13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నుండి సుమారు10వాహనాలలో నాయకులు కార్యకర్తలతో హాజరయ్యారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని,యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారని ఆయన తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యాదవ సోదరులకు సముచితం స్థానం కల్పించనున్నట్లు తెలిపారు.యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుని స్మరించుకుంటు దీపావళి పండుగకు ముందు నిర్వహించే ఈ పవిత్ర కార్యక్రమానికి తాను హాజరవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ప్రభాకర్ అన్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,శాసనసభ స్పీకర్ గడ్డం అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## ఆరు నెలల్లో నే సిరాల ప్రాజెక్ట్ పనుల పూర్తి

### పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

అక్టోబర్ 27/10/2024 ముధోల్ (ప్రజాజోతి)
ఆరు నెలల్లో సిరాల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం 8 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న సిరాల ప్రాజెక్టు, ఇలేగాం చెరువు పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 నెలల క్రితం సిరాల ప్రాజెక్టు భారీ వర్షాలతో తెగిపోయిందని,ఆ సమయంలో తాను అక్కడే ఉండి రైతుల కష్టాలు తెలుసుకోవడము జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సిరాల ప్రాజెక్టు కు పూర్వ వైభవం తెచ్చేందుకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందన్నారు. రైతాంగ సంక్షేమమే తన ధ్యేయమని ప్రాజెక్టు ను పూర్తి చేసి సిరాల ఇలేగాం, దేగాం, రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రభుత్వం తమది కానప్పటికీ, ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. అప్పటి పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా నిజాం కాలం నాటి సిరాల ప్రాజెక్ట్ ను ఎవరు పట్టించుకోలేదన్నారు. ఒకప్పుడు నియోజకవర్గం లో ఇదే పెద్ద ప్రాజెక్టు అన్నారు. రైతులు, మత్స్యకారులు, నష్టపోయారని ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరాల గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ మురళి ధర్ రెడ్డి, డి. ఇ. ఇ. అనిల్ కుమార్,మాజీ



ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీంరావ్, సావాళి రమేష్,పండిత్ రావ్ పటేల్, మాజీ సర్పంచ్ లు చిన్నన్న, శ్రీనివాస్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ ఎం పి టి సి సుభాష్, సిరాల, ఇలేగామ్ గ్రామ పెద్దలు, మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

### పత్తి రైతుకు కర్ణాటకలో ఉన్న ధర తెలంగాణలో ఎందుకు లేదు

### రెండు చోట్ల కాంగ్రెస్ పాలనే కదా .. బిజెపి ని విమర్శిస్తే ఊరుకునేది లేదు

### బోత్ అసెంబ్లీ ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ గాజుల రాకేష్ బీజేవైఎం

బజార్ హత్నూర్ ప్రజా అక్టోబర్ 27 జ్యోతి
తెలంగాణ రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని, కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లో తిరగనివ్వొద్దని బిజెపి యువమోర్చా బోథ్ అసెంబ్లీ ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ గాజుల రాకేష్ పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రాంత రైతుల కష్టాన్ని కర్ణాటక రైతులకు కాంగ్రెస్ పార్టీ దోచిపెడుతుందని ధ్వజమెత్తారు.తెలంగాణరాష్ట్రంలో క్వింటాలు పత్తి రేటు 7521 రూపాయలు ఉంటే, కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో 8972 రూపాయలు ఉందని దీని ఆంతర్యం ఏంటని అన్నారు.కర్ణాటకలో, తెలంగాణలో పాలించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అయినా కొనుగోళ్లలో వ్యత్యాసం ఎందుకు ఉందని, దాని వెనక ఉన్న ఉద్దేశ్యం ఏంటని ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా పత్తికి ఒకే రేటు ఉన్నప్పటికీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను పెంచి రైతులకు లాభం చెకురిస్తే తెలంగాణలో మాత్రం ఎందుకు భిన్నంగా ఉందని, తెలంగాణ లో కొనుగోలు చేసిన పత్తిని కర్ణాటకలో అధిక రేటుకు అమ్ముకుని కాంగ్రెస్ నాయకులు సొమ్ము చేస్కుంటున్నారేమో నన్న అనుమానం కలుగుతుందని అన్నారు. మద్దతు ధర ను పెంచి రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంగానిపై చిత్త శుద్ధి ఉంటే కర్ణాటక లో మాదిరిగా క్వింటాలుకు 8972 రూపాయలకు కొనుగులు చేసి పత్తి రైతులకు అండగా ఉండాలని లేదంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు.కొందరు చోటా మోటా కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా బిజెపి పై విమర్శలు చేస్తున్నారని వారికి చిత్త శుద్ధి ఉంటే ముఖ్యమంత్రి తో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. కల్పిత కథనాలతో, అవగాహన రాహిత్యంతో బిజెపి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.



## ఆడెల్లి మహా పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్

సారంగాపూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) :
సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీఅడెల్లి మహా పోచమ్మ ఆలయాన్ని ఆదివారం రోజున జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులను ఆలయ అధికారి రాజేష్ శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రతిమను అందజేశారు. ఈ వీరి వెంటా మాజీ ఆలయ చెర్మెన్ మాధవ్ రావు, న్యాయవాది లింగా గౌడ్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆలయ సిబ్బంది ఉన్నారు



## బిగ్ టీవీ నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు కు జన నీరాజనం

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):
మంచిర్యాల జిల్లా నెన్నల మండలం కొనంపేట గ్రామంలో బిగ్ టీవీ మరియు మెడీలైఫ్ హాస్పటల్ వారి సౌజన్యం తో ఉచిత మెడికల్ క్యాంపు ప్రజల విశేష ఆదరణ 12మంది ప్రత్యేక నిపుణులు పాల్గొని అన్ని రకాల





వైద్య పరీక్షలు నిర్వహించడంతో బిగ్ టీవీ కి మెడిలైఫ్ వారికి నీరాజనం పలుకుతున్న ప్రజలు. ప్రజలు మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజలు సమస్యలు చూపించడమే కాకుండా ప్రజల ఆరోగ్యం పై కూడా ఆలోచించి ఇంత మంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న బిగ్ టీవీ యమాజ్యానికి సిబ్బందికి మేడిలైఫ్ హాస్పటల్ వారికి కృజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):
బెల్లంపల్లి నియోజవర్గం తాండూరు మండలంలోని బోయపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుందిళ్ల భూమయ్య కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూమయ్యకు వైద్య చికిత్సల కోసం రూ 30,000 ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే వినోద్ ఆయన ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో మండల అధ్యక్షుడు ఎండి ఈసా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉ



## బోయపల్లి నుంచి బుగ్గ దేవాలయం ఆలయం వరకు రోడ్డు పనులు

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):
తాండూర్ మండలంలో బోయపల్లి నుంచి గోందుగూడెం నుండి బుగ్గ దేవాలయానికి రూ. 2కోట్ల 60 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వినోద్ వెంట తాండూర్ మండల అధ్యక్షుడు ఎండి ఈసా,టిపిసిసి రాష్ట్ర ప్రచార జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తొంగల మల్లేష్, నాయకులు సూరం రవీందర్ రెడ్డి, సిరంగి శంకర్, మాసాడి తిరుపతి, సంకురి శంకర్, ముడిమడుగుల మహేందర్, దుర్గం గోపాల్, మాసాడి నారాయణ, వేణుగోపాల్, మాసాడి భీమయ్య, భీమ రాజ్ కుమార్, ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు..



## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

అక్టోబర్ 27/10/2024 ముధోల్ (ప్రజా జోతి)
భైంసా మండలం దేగం గ్రామానికి చెందిన వివాహిత బొగ్గుల సునీత (35) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏస్ ఐ శ్రీనివాస్ తెలిపారు .అయన తెలిపిన వివరాల ప్రకారం .గ్రామనికి చెందిన సునీతకు పక్కింటి వారితో గోడవ అయింది .ఈ క్రమంలో వారు అందరికీ ముందు బూతులు తిట్టడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుందని తెలిపారు.మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



## ఆర్థిక సాయం అందజేత

అడ్డాకుల, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త హరిజన్



ఎర్రజమ్మని చంద్రయ్య రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి ఆదివారం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, శ్రీధర్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింహ, మాజి ఎంపీటీసీ గణేష్, గురు భాస్కర్ రెడ్డి, వంకని ఆంజనేయులు, వెంకటేష్, గడ్డి బలరాం, కోటయ్య, అంజి, కురుమూర్తి, ప్రభాకర్, రాములు, పాల్గొన్నారు.

## అడ్డాకుల మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

అడ్డాకుల, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో



ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. తిమ్మాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం, అడ్డాకుల, తిమ్మాయపల్లి గ్రామాలలోని చెరువులు నింపడానికి ఏర్పాటుచేసిన కే ఎల్ ఐ బ్రాంచ్ కెనాల్ ప్రారంభించి పూజలు నిర్వహించారు. బలీద్ పల్లి, వర్నే గ్రామాల మధ్య వాగులో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసి వివిధ గ్రామాలలోని పలువురి వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని అన్నారు. ఈ సీజన్ నుండే సన్న వడ్లకు 500 అదనపు బోనస్ ఇస్తామని, ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు 2 వేల 320, సన్న వడ్లకు 2వేల 820 మద్దతు ధరగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, డిసిసి కార్యదర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, నాయకులు దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, మేఘనాథ్, ప్రేమ్, మోహన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.డి.సి చైర్మన్ ను సన్మానించిన అడ్డాకుల నాయకులు

అడ్డాకుల, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)
సి.డి.సి చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పాపయ్య చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) ను కొత్తకోట మండల కేంద్రంలోని బి.బి.ఆర్ గార్డెన్ లో ఆదివారం అడ్డాకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం మండల మహాసభ

(ప్రజా జ్యోతి )వంగూర్ అక్టోబర్ 27
వంగూరులో ఘనంగా సిపిఎం మండల మహాసభ వంగూరు మండల కేంద్రంలో



ఈరోజు సిపిఎం పార్టీ ఆరవ మహాసభ సమావేశం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ర్యాలీ నిర్వహించారు అనంతరం సిపిఎం జెండాను ఆవిష్కరించారు ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది

## సోదాలు వెంటనే ఆపాలని డీజీపీని కోరిన కేసీఆర్

### జన్వాడ ఫామ్‌హౌస్ ఇష్యూ పైన స్పందించిన కేసీఆర్

హైదరాబాద్: జన్వాడ ఫామ్‌హౌస్ ఇష్యూ పైన మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పందించారు. రాజు పాకాల ,శైలేంద్ర పాకాల ఇళ్లల్లో సోదాలపై డీజీపీకి కేసీఆర్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎందుకు చేస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించారు. సోదాలు వెంటనే ఆపాలని డీజీపీని కేసీఆర్ కోరారు. ఓరియన్ విల్లాస్ రాజ్ పాకాల విల్లా 40 తాళం బ్రేక్ చేస్తున్నారు..



## సత్య సాయి మందిరంలో మహిళలకు ఉచిత శిక్షణ ప్రారంభం

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 27 అక్టోబర్ 27: నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో ఉచిత టైలరింగ్,





మగ్గం బ్యాగుల తయారీ శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు ఆలిండియా సత్యసాయి సేవల ఆర్గనైజేషన్ జాతీయ సభ్యులు డి. విష్ణువర్ధన్ రావు ఒక ప్రకటనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థల ద్వారా సమాజంలో మహిళలకు ఉపాధి కల్పన జీవనోద్ధారణ లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని మహిళలకు శ్రీ సాయి ప్రశాంత చారిటబుల్ సేవా ట్రస్ట్ సత్యసాయి సేవా సంస్థ ద్వారా ఉచితంగా మహిళలకోసం టైలరింగ్,మగ్గం వర్క్స్,జూట్ బ్యాగుల తయారీల తరగతులు ప్రారంభించడం జరిగిందని ఈ శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి కల్పనతో పాటు సామాజిక సేవ సత్ప్రవర్తన, మానవత్వ విలువలు అలవర్తాయని అన్నారు.శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు హకీం మురళి మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా స్వయంగా షిరిడి సాయినాథ్ విగ్రహాన్ని 1979లో ఇక్కడ ప్రతిష్ట చేశారని 2006వ సంవత్సరంలో సేవలు శాశ్వితంగా అందించుటకు ట్రస్ట్ సంస్థను బాబా వారు ప్రారంభించారని .బాబా వారి బాటలోనే ఉపాధి పలు సేవలు జరుగుతున్నాయని 2006 నుండి నేటి వరకు 1,929 మందికి ఉపాధి శిక్షణ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.మహిళలకు టైలరింగ్,డిటిపి కంప్యూటర్ వర్క్,సేల్ ఫోన్ రిపేరింగ్,ఎంబ్రాయిడరీ వర్క్,బ్యూటీషియన్ కోర్స్, కారు డ్రైవింగ్,హౌస్ ఎలక్ట్రిక్ వర్క్,మోటార్ వైన్డింగ్,మగ్గం,జూట్ బ్యాగుల తయారీలో ప్రత్యేక శిక్షణను విడివిడిగా ఇస్తున్నా మన్నారు.ప్రస్తుతం మహిళ టైలరింగ్,జూటు బ్యాగుల తయారీలో 60 మంది,మగ్గం వర్క్ శిక్షణలో 30 మంది మహిళలు ప్రత్యేక పొందుతున్నారని,శిక్షణ సమయంలో వారికి భోజన వసతి,కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో భోజనం,నివాస సవసతి కల్పిస్తున్నామని నివాసం ఉన్న విద్యార్థులకు శిక్షణ సమయంలో వారికి కావలసిన మెటీరియల్ అందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో నైపుణ్య శిక్షణ బాధ్యులు మాధవి లత, జిల్లా కన్వీనర్ గుబ్బ శంకర్,సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్,శిక్షకురాలు సుమలత,వివిధ స్థాయి సంస్థల కన్వీనర్లు సువర్ణ, అనిత, కౌన్సిలర్ కొండూరు లలిత,మనోహర్, బాలకృష్ణ,తిరుపతయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చండి

### సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
### సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా జ్యోతి అక్టోబర్ 27 జడ్చర్ల :
జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్ ను మునిసిపాలిటీ గా మార్చాలని కూడా కోరారు. సీఎం ను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయం గా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మునిసిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక



సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతం లోని బాలానగర్, నందారం, గంగీడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.

## ఒక డిఏ ప్రకటన తో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విచారకరం
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్

నాగర్ కర్నూలు జిల్లా అక్టోబర్ 27
( ప్రజా జ్యోతి ప్రతినిధి)
ఐదు వాయిదాల కరువు భత్యం(డిఎ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరమని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పది నెలలుగా ఓపిక పట్టారనీ విమర్శించారు. తదుపరి మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు.నియమ సూచిక ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుందన్నారు. గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు ఉద్యోగుల జెఏసితో సిఎం జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు వాయిదాల డిఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు భావించారు. మంత్రివర్గం



నిర్ణయం కోసం ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క వాయిదా డిఎ మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హుస్సేనీ, వెంకటేష్,ఇబ్రహీం,శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి.
## ఎమ్మెల్యే వంశీకృష్ణ.

అచ్చంపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):
శ్రీశైలం ఉత్తర ద్వారం అయిన అత్యంత ప్రాచీనమైన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణను ఆలయ అధికారులు, అర్చకులు





ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను, భక్తులను కల్పిస్తున్నటువంటి ఏర్పాట్లను సంబంధిత అధికారులను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్నటువంటి అన్న ప్రసాదాల కేంద్రాన్ని సందర్శించి అన్నదానం చేసే ప్రదేశాన్ని శుభ్రత, ఆహార నాణ్యత, లడ్డూల తయారీ విధానం వాటిలో వాడుతున్న ప్రతి పదార్థాన్ని నాణ్యత మైన పదార్థాలను ఉపయోగించి వంటకాలు చేయాలని అధికారులను సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఉమామహేశ్వర దేవాలయం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. త్వరలోనే ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని తెలిపారు. శ్రీ ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచించి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. 50 లక్షల తో నూతన కళ్యాణమండపం, 50 లక్షలతో పంచలింగాల అభివృద్ధి, రంగాపూర్ నుండి ఉమామహేశ్వర వరకు 15 కోట్లతో డబుల్ రోడ్డు ప్రతిపాదనలు పంపించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దైవ దర్శనం కోసం ఆన్లైన్ బుకింగ్ కల్పిస్తున్నామని, ఆన్లైన్ సేవల ద్వారా ఈ హుండీ ద్వారా ధాతలు విరాళాలు పంపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఆలయ అధికారులు, నాయకుల గోపాల్ రెడ్డి, రామనాథం,లచ్చు నాయక్, లోకియా నాయక్, డైరెక్టర్లు పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

### అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 18 మండలాలు, 319 గ్రామాలు.
### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ): అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాను అర్బన్ డెవలప్మెంట్



అథారిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డికి డెవలప్మెంట్ అథారిటీ ప్రకటించినందుకుగాను అచ్చంపేట నియోజకవర్గంతో పాటు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాల ప్రజల తరఫున నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నాగర్ కర్నూల్ డెవలప్మెంట్ అథారిటీ కింద 18 మండలాలు, 319 గ్రామాలు వీటన్నిటిని కలిపి వేగంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఒక డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో ఆరు మండలాలలో సంబంధించి అచ్చంపేటలో 14 గ్రామ పంచాయతీలు, ఉప్పునుంతలలో 23, బల్మూరులో 17, లింగాలలో 18, వంగూరు 19, చారగొండ 07, అమ్రాబాద్ 01, వీటి అన్నిటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందుకుగాను ప్రజలందరూ వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అమ్రాబాద్, పదర మండలాలను కూడా ఏదో ఒక రకంగా ఈ మండలాలకు కూడా అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చేర్చేందుకు వినతి పత్రంలో విన్నవించుకుని కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రఘురాం, మాజీ ఎంపీపీ రామనాథం, పాలసిత లీకరణ కేంద్రం అధ్యక్షులు నరసయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ ఖాధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాలనీ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక



వరంగల్ సిటీ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేట పరిధిలోని తెలంగాణ కాలనీలో ఆదివారం నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా పినగాని కరుణాకర్, కోశాధికారిగా సఖినేపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులుగా కందిక కొమ్మాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎండి ఫషీయుద్దీన్, డి సుందర్ నాయక్, బత్తిని రాజు, సహాయ కార్యదర్శిగా రావుల రంగారావు, ఉప కోశాధికారిగా కోలా శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ముఖ్య సలహాదారులు, ప్రచార కార్యదర్శిలు, ఆడిట్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కాలనీ అభివృద్ధియే ప్రధాన అజెండాగా పనిచేస్తామని తెలిపారు. కాలనీలో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కాలనీ వాసులందరిని కలుపుకొని సమన్వయంతో పనిచేసి కాలనీ అభివృద్ధి కొరకు పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ కాలనీ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి తోనే భారత దేశ అభివృద్ధి సాధ్యం

- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత్
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్



ఆత్మకూరు, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి): గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా వెనుకబాటుకు గురైన భారతదేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల అధికారంలో ఉన్న కూడా భారతదేశ వెనుకబాటు గురైందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శక్తి వంచన లేకుండా చేసిన కృషి ఫలితమే నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది సంవత్సరాలు ధనిక రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా అభివృద్ధి కావాలంటే బిజెపి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. టిఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యేలు పది సంవత్సరాలు ప్రభుత్వ భూములు, ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ గృహాలు, గృహలక్ష్మి పథకంలో నెలకు 2500 ఇస్తామని నేటి వరకు అమలు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి: గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి గుడుంబాను బైకును స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఎస్సై జ్యోతి తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కొప్పుల గ్రామంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన లావుడ్యా శ్రీనివాస్ బైక్ పై గుడుంబా ను తరలిస్తుండగా అనుమానంతో తనను ఆపి ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 20 లీటర్ల గుడుంబా ఉండడంతో తనను అరెస్టు చేసి గుడుంబాను బైక్ ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వారి వెంట కానిస్టేబుల్స్ విజయ్ కుమార్ శ్రీనివాస్ ఉన్నారు.

## నరకాసుర వధ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి



వరంగల్ సిటీ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి): దీపావళి పర్వదినం సందర్భంగా అక్టోబర్ 30వ తేదీన ఉర్సు గుట్ట వద్ద గల కుడా ప్రాంగణంలో జరుగు నరకాసుర వధ ఏర్పాట్లను వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ పరిశీలించారు. ఆదివారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి, మిల్స్ కాలనీ సీఐ జూపూడి వెంకటరత్నం లతో కలిసి ఉత్సవాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు జరిగే విధానాన్ని మరుపల్ల రవి ఏసీపీకి వివరించారు. అనంతరం ఎసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని ఎసిపి అన్నారు. ప్రజా ప్రతినిధులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బ్యారికేడ్ల లను నిర్మించాలని ఏసీపీ కమిటీ కి తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు, కోశాధికారి కనుకుంట్ల రవి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ లు గౌడ రాము, కుండే రాజు మరుపల్ల శివ, కొమ్ము రాజు, దాసరి రాజు లు వున్నారు.

## మతిస్థిమితంలేని మహిళను తనఇంటికి చేర్చిన సఖి సీఏ



టేకుమట్లఅక్టోబర్27 ప్రజాజ్యోతిన్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలం గిద్దముత్తారం గ్రామంలోమతిస్థిమితం లేకుండాగత పదిరోజులనుండిఉన్నటువంటి వృద్ధమహిళనిసఖి సెంటర్ కుతీసుకొని వచ్చిభోజనంపెట్టించి ఆమెతోమెల్లిగామాట్లాడుతూపేరుపెండల వనమ్మ, గ్రామంజంగాలపల్లి, ములుగుమండలానికిచెందినదిగాపూర్తి వివరాలుసేకరించి ఆమెచెప్పినవివరాలద్వారాతనకొడుకు ఆచూకీసేకరించితల్లిని కొడుకుదగ్గరకుచేర్చినామనిసఖిసిఎగాయత్రి తెలిపారు. ఆవృద్ధమహిళనుతనకొడుకుకి అప్పచెప్పు ఆమె మానసికపరి స్థితిబాగాలేదని ఆమెకువైద్యంఅందిస్తే మళ్ళీమాములుస్థితికి వస్తుందనిఆమెనుఅలాగేవదిలేయకుండావైద్యంచేయించిజాగ్రత్తగా చూసుకోవాలనిపెండల వనమ్మకొడుకుపెండల సురేష్ నుమరియు తనఅల్లుడుఅయిన బండిశ్యామ్ కుతెలిపారు.తదుపరిఆవృద్ధమహిళనితన కొడుకు, అల్లుడికి అప్పగించి తనఇంటికిచేర్చడంజరిగిందనితెలిపా రు.ఇంటినుండి వెళ్ళిపోయినతనతల్లి కోసంగతపదిరోజులుగావెతకనిచోటులేదని చివరికిసఖికేంద్రం ద్వారాతనతల్లిని క్షేమంగాఅప్పజెప్పినందుకువనమ్మకొడుకు, అల్లుడుసఖిసిఎకు కృతజ్ఞతలుతెలిపారు.

## ఘనంగా రక్తదాన శిబిరం



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 27 ( ప్రజాజ్యోతి): సిపి వరంగల్ ఆదేశాల మేరకు ఆదివారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా ఘనపూర్ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మా గార్డెన్ నందు ఏర్పాటు చేయనైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏసీపీ ఘనపూర్ భీంశర్మ హాజరయ్యారు. మొత్తం 102 యూనిట్స్ బ్లడ్ ను 102 డోనర్స్ ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల రక్షణ కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోలీసులు అహర్నిశలు కష్టపడుతున్నారు అని తెలిపారు. ఆపద కాలంలో రక్త దానం చేయడం ద్వారా భాధితుల ప్రాణాలు కాపాడటం జరుగుతుందని, మానవసేవే మాధవ సేవ అని ఈ సందర్భంగా సీఐ వేణు తెలిపారు. ఈ కార్యక్రమం నందు సీఐ ఘనపూర్ వేణు , సీఐ రఘునాతపల్లి శ్రీనివాస్, ఎస్సై చిల్పూర్ నవీన్ కుమార్, ఎస్సై స్టేషన్ ఘనపూర్ వినయకుమార్, ఘనపూర్ పోలీస్ సిబ్బంది పాలుగొన్నారు.

## పేద ప్రజలకు అండగా కళ్యాణలక్ష్మి, జి ఎస్ ఆర్



శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి : పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం ఉందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది కళ్యాణ లక్ష్మి, లబ్దిదారులకు 47,05,452 రూపాయల విలువైన చెక్కులను మరియు 27 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 7 లక్షల 54 వేల రూపాయలను చెక్కులను తన చేతుల మీదుగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షుడిగా రవి



మహాముత్తారం,అక్టోబర్ 27. ప్రజాజ్యోతి మండల ఆర్ఎంపి, పిఎంపి కమిటీ ఎన్నిక ఆది వారం నిమ్మగూడెంలో జరిగింది. ఈ సమావేశంలో మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షుడిగా బోర్లగుడెం గ్రామానికి చెందిన ముదురుకోల్ల రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం .. మిస్సింగ్ కేసు నమోదు..



దామెర, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి): వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఇజ్జగిరి రవిందర్ శుక్రవారం తన ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడు. అనంతరం చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో రవిందర్ భార్య సునిత ఆదివారం రోజున పోలీసులకు ఫిర్యాదు చేసింది. దామెర ఏఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రవిందర్ 5.5 అడుగుల ఎత్తుతో, చామన ఛాయలో ఉంటాడు. ఇంట్లో నుంచి వెళ్లిన సమయంలో మెరూన్ కలర్ షర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు సునిత ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా

- గుగులోతు యాకూబ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా పర్వతగిరి మండలం ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రోజు హనుమకొండలో టీఎన్జీవోస్ భవన్ లో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ గా పర్వతగిరి మండలం రోల్లకల్ పంచాయతీ కార్యదర్శి భూక్య సుమన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూరుగుమల్ల పంచాయతీ కార్యదర్శి కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## శాయంపేట మీదుగా వరంగల్‌కు ఆర్టీసీ బస్సు పునర ప్రారంభం



శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి : శాయంపేట మీదుగా వరంగల్ కు ఆర్టీసీ బస్సు సర్వీసును ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరకాల డిపో మేనేజర్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి కొబ్బరి కాయ కొట్టి, జెండా ఊపి బస్సును ప్రారంభించారు. బస్సులో కూర్చొని, టిక్కెట్టు కొనుగోలు చేసి కొద్దిదూరం ప్రయాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ళ క్రితం పరకాల నుండి శాయంపేట, ఆత్మకూరు, అక్కంపేట, పెద్దాపూర్ మొగిలిచర్ల, ఎనుమాముల మార్కెట్ మీదుగా వరంగల్ కు వెళ్ళే బస్సు రద్దు అయింది. దీంతో, వివిధ పనుల నిమిత్తం శాయంపేట మండల ప్రజలు ఎనుమాముల మార్కెట్, వరంగల్ కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని గుర్తుకు చేశారు. గత ప్రభుత్వం మండల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం

రఘునాథపల్లి, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి) లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరాన్ని స్థానిక గ్రామ చాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రఘునాథపల్లి అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా అవసరార్థులకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపటం. జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ వారం. ఉచితంగా ఇలాంటి శిబిరం ఏర్పాటు చేసి.పెద్ద సంఖ్యలో వృద్ధులకు యువకులకు మధుమేహ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, రవికుమార్, కృష్ణ కుమార్, రహీం పాషా మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు లయన్స్ క్లబ్ చేయూత

రఘునాథపల్లి, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి) స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారు క్రీడలు, క్రీడాకారుల పట్ల వారి చేయూత ను మరోమారు చాటుకున్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి స్వతహాగా క్రీడాకారులు, క్రీడలు క్రీడాకారులకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం ఇస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపిక కాబడిన ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 వాలీబాల్ బాలురు మరియు బాలికల జట్లకు క్లబ్ ఆధ్వర్యంలో జెర్సీ లను ప్రత్యేకంగా రూపొందించి అందజేయడం జరిగింది . క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి క్రీడాకారులకు జెర్సీ లను అందచేసారు. అలాగే రాష్ట్ర స్థాయిలో నెగ్గి జిల్లా పేరు ప్రఖ్యాతులు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అడ్మినిస్ట్రేటర్ కటంగూరి రాంగోపాల్ రెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గండ్ర శ్రీకాంత్, పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి సారంగపాణి, వాలీబాల్ జిల్లా బాధ్యులు బాబు, వెంకన్న, కోచ్ జీవన్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయాలి



టేకుమట్లఅక్టోబర్27 ప్రజాజ్యోతిన్యూస్ మండలంలోనిఐకెపి సెంటర్లనుత్వరగాఏర్పాటుచేసిసకాలంలోవరి ధాన్యాన్నికొనుగోలు చేయాలనిబిఆర్ఎస్ కార్మికశాఖమండలఅధ్యక్షుడునేరెళ్లరామకృష్ణగౌడ్అన్నారు. మండలకేంద్రంలో విలేకరులసమావేశంలో ఆయనమాట్లాడుతు మండలంలోనిటేకుమట్ల,పంగిడిపల్లి, వెల్లంపల్లి,బోర్నపల్లిగ్రామాలలోరైతువేదికలుఉన్నాయి ఈరైతువేదికపరిధిలో వివిధగ్రామాలలోరైతులుఇప్పటివరకు20% వ రికోతలుకోశారుకానీ అధికారులుఇప్పటివరకుఐకెపిసెంటర్లు ఏర్పాటుచేసినదాఖలాలులేవుఅనిఅన్నారు.అకాలవర్షాలుకురిస్తేవరిధాన్యంతడిసినష్టపో వలసినపరిస్థితిరైతులకుఏర్పడుతుందన్నారు అలాగేఅన్నిరకాలవరిధాన్యానికిబోనస్ ఇచ్చేలాప్రభుత్వంకృషి చేయాలన్నారు.ప్రతి సంవత్సరంకొనుగోలు కేంద్రాల్లోగన్నిసంచుల కొరతతీ వ్రంగాఏర్పడుతుందనిఈసారిఅట్లాంటిసంచులకొరత లేకుండాచూసిసకాలంలోరైతులధాన్యంమిల్లర్లకుతరలించేలాచర్యలుతీసుకోవాలనివారు డిమాండ్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి మూడు మోహన్ మృతి..



సంగెం,అక్టోబర్27(ప్రజాజ్యోతి): గడ్డి మందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన సంగెం మండలంలోని బాలునాయక్ తండా గ్రామపంచాయతీ(తోట్ల తండా)లో చోటు చేసుకుంది.మోహన్ తల్లిదండ్రులు మూడు రమణి భర్త జీవులా తెలిపిన వివరాల ప్రకారం..మూడు మోహన్ తండ్రి జీవులా వయస్సు (40)సం వత్సరాలు.మోహన్ కు 2006 సంవత్సరంలో గీసుగొండ మండలం నందానాయక్ తండా కు చెందిన విజ్జి తండ్రి హట్యా వయస్సు (35)సంవత్సరాలు ఆమెతో వివాహం జరిగింది.మో హన్ కు ఒక అబ్బాయి రాజేష్(17),ఇద్దరు కుమార్తెలు రేణు క(15),హారిక(12)సంవత్సరాలు కలరు. వ్యవసాయం, అనా రోగ్యం,ఆర్థిక ఇబ్బందులతో అప్పులు చేశారు.తిరిగి అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగాగ కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారు.మూడు మోహన్ మరణ వార్త విన్న తండా వాసులు కన్నింటి పర్యంతమయ్యారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జనగామ విద్యార్థులకు బంగారు పథకాలు



జనగామ జిల్లా అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ): హనుమకొండ జిల్లా కాజీపేట లో పద్మశాలి భవన్ లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలోజనగామ జిల్లా కేంద్రానికి చెందిన విక్టరీ షోటాఖాన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఒక ప్రకటణలో తెలిపారు.అండర్ 12 సంవత్సరాల పర్పుల్ బెల్ట్ విభాగంలో ఓ అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం,ఆరంజ్ బెల్ట్ విభాగంలో ,సామ్యూల్ జాన్,జెస్సిక బంగారు పథకాలు,దీక్షిత,రజతపథకం,లోహిత్ కాంస్య పథకం గెలుపొందారు. అండర్ 8 సంవత్సరాల విభాగంలో శ్రీరాం,సాయినిధి,వర్షిణి బంగారు పథకాలు సాధించగా అవంతిక,కృత్విక్ లు రజత పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు నర్మద, విజయ్, మాస్టర్లు సంతోష్ కుమార్,నాగ మహేష్, రామ్మోహన్, చంటి,పాపారావు, ధనరాజ్, రచ్చ శీను,అన్వర్ తదితరులు అభినందించారు.

## జనగామలో భారీ అగ్ని ప్రమాదం...

* షాపింగ్ మాల్ లో చెలరేగిన మంటలు



జనగామ టౌన్ అక్టోబర్ 26(ప్రజాజ్యోతి ): జనగామలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జనగామలోనీ విజయ షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రాథమిక అంచన ప్రాకారం షార్ట్ సర్క్యూట్ తోనే మాల్ లో అంటుకున్న మంటలు బట్టల షాప్ కావడంతో అంతట శరవేగంగా వ్యాపిస్తున్నాయి. మంటలు అంటుకున్న సమయంలో షాపింగ్ మాల్ లో ఎంత మాల్ ఉంది ఇంకా తెలియలేదు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన అగ్ని మాపక సిబ్బంది రంగంలోకి దిగి పక్క షాపులకు మంటలు వ్యాపించకుండా మంటలను ఆర్పే పనిలో ఉన్నారు. పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు అదుపులోకి రాకుంటే మాత్రం పక్క షాపులు సైతం ప్రమాదంలో పడే అవకాశం ఉంది.మంటలు అదుపులోకి వచ్చిన తరువాతే ఆస్తి నష్టం మరియు మంటలు ఎలా జరిగి ఉంటుంది అనే వివరాలు తెలిసే అవకాశముంది.

## తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని తీసుకురావాలి

తుంగతుర్తి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని తీసుకురావాలనే డిమాండ్ తో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ఆదివారం స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన






జాతీయ మహాసభకు గురుకుల తల్లిదండ్రుల కమిటీ ఆద్వర్యంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పిపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం లో నూతన విద్య విధానాలు తీసుకు రావలన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల కు నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా బిజినెస్ రంగంలో ముందుకు వచ్చే విధంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన భోజనము, విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మణ్ పి పి ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి రాములు రాష్ట్ర జాయింట్ కార్యదర్శి దాసరి శ్రీను ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య,జిల్లా మహిళా కార్యదర్శి సునీత,లక్ష్మి పాండు,శ్రీను, ఉప్పల్లయ్య,దనమ్మ,సునీత,కనకతార, సంధ్య,సుజాత,యాదమ్మ, రత్నకుమారి, నాగమ్మ,నాగమ్మ,జంయ్య,శైలజ తదితరులు వెళ్లారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఏసీపీ కొత్త కిషన్ రావు

భువనగిరి,రూరల్ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):

మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల ఉమ్మడి నల్లగొండ జిల్లా 14 నుండి,19 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులకు క్రీడా పోటీలు,అనంతరం యాదాద్రి భువనగిరి లో ప్రారంభమైనాయి.ఈ ప్రారంభ వేడుకలలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్,కొత్త కిషన్ రావు పాల్గొని మాట్లాడుతూ





విద్యార్థులకు,క్రీడలు శారీరిక దారుడ్యము తోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని,విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులను,ఉన్నత శిఖరాలు సాధించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు,స్కూల్ ప్రిన్సిపాల్ వీరమల్ల,శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో పట్టుదల చురుకుదనంపెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ రెడ్డి హేమీమా,దశరథ,కవిత రూపా రెడ్డి,మురళి,భువన,ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మా, జ్యోతిభా,పూలే పాఠశాలలు కళాశాలల,నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఎంపీ రఘువీర్ రెడ్డికి శుభాకాంక్షలు

### కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి,అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:

కేంద్ర ఎరువులు,రసాయనాలు మంత్రిత్వ శాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులుగా





నియమితులైన నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీ ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని వారి సమస్యల పరిష్కారం కోసం రఘువీర్ రెడ్డి పార్లమెంట్లో కృషి చేస్తారని వారు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులలో వారు ఉండాలని కోరుకుంటునట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతిచెందిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

నడిగూడెం, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:

లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ఇటీవల అకాల మరణం చెందిన తోటి కార్మికుడు దాసరి నాగార్జున కుటుంబానికి నడిగూడెం లారీ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో మృతుడు నాగార్జున తల్లి అలివేలుకు 24 వేల రూపాయల ఆర్థిక సహాయంను ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షరీఫ్ జానిమియా నాగేశ్వరరావు గౌస్ సైదులు సమద్,సతీష్ సుభాని నవీన్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గంలో జోరుగా సాగుతున్న మెడికల్ దందా..

**చిన్న తలనొప్పి అని వచ్చినా జేబులు గుల్లయ్యే పరిస్థితి**

**ఏదైనా వ్యాధితో ఆసుపత్రికి వెళ్తే డాక్టర్ అక్కడే ఉన్న హాస్పటల్ కు అనుబంధమైన మెడికల్ షాప్ లకే ప్రిఫర్**

**150 రూపాయలున్న మందులను 350 రూపాయలకు అమ్ముడు**

**తుతూ మంత్రాంగ తనిఖీలు చేస్తున్న జిల్లా వైద్యాధికారులు**

**ఆర్ఎంపీ లే ఎంబిబిఎస్ డాక్టర్లు గా వ్యవరించి హైడోస్ మందులు**

కొండమల్లేపల్లి, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:

దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ మాఫియా తిష్టవేసింది. ఇక్కడ వైద్య వ్యాపారం కోట్లలో సాగుతోంది. ఒక్క దేవరకొండలోనే ప్రతి రోజు 2 కోట్ల వరకూ జరుగుతోంది. అందుకే దీనికి డాక్టర్ మెడిసిన్ అని పేరుంది. చిన్న తలనొప్పి అని వచ్చినా జేబులు గుల్లయ్యే పరిస్థితి వచ్చేసింది. ఈ దందా వెనుక పెద్ద మెడికల్ మాఫియా ఉందని ప్రచారం జరుగుతోంది. ఏదైనా వ్యాధితో ఆసుపత్రికి వెళ్తే డాక్టర్ అక్కడే ఉన్న హాస్పటల్ కు అనుబంధమైన మెడికల్ షాప్ లకే ప్రిఫర్ చేస్తున్నారు. ఒకే బ్రాండ్ కు చెందిన మందులను ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారు. ఈ మందులు వేరే చోట కొందామన్నా దొరకవు. ఫార్మా కంపెనీల కమీషన్ లకు కక్కుర్తిపడ్డా కొందరు డాక్టర్ లు ఇష్టం వచ్చినట్లు మందులు రాస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. బీపీ, షుగర్ ఉందని ఆస్పత్రికి వెళ్తే ఇరవై మూడు రకాల మందులు అంటగడుతున్నారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రిస్క్రిప్షన్ నూ నింపేస్తున్నారు. దీనిపై డాక్టర్ లను, మెడికల్ షాపు నిర్వాహకులను నిలదీస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని బాధితులు వాపోతున్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పీఏపల్లి, అంగండిపేట, డిండి, చింతపల్లి, మాల్, కొండమల్లేపల్లి, చందంపేట లలో జోరుగా మెడికల్ మాఫియా కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరుఎత్తినట్లుగా వ్యవరిస్తున్నారు.. గ్రామాలలో ఆర్ఎంపి లకు పట్టపగ్గలే లేవు.. ఒక ఇంజక్షన్ విలువ శిరంజితో కలుపుకొని దాదాపు 10రూపాయల విలువ చేస్తే ఆ ఇంజషన్ ని 100రూపాయలు వసూలు చేస్తున్నారు.. అదేకకుండా హై డోస్ మాత్రలు ఇస్తున్నారు.. ప్రథమ చికిత్స చేయవలిసిన ఆర్ ఎంపి లు ఎంబిబిఎస్ లుగా చలామణి అవుతున్నారు..

### దోచుకున్నోల్లకు దోచుకున్నంత...

మెడికల్ మాఫియా ఆగడాలు ఎంత దారుణంగా ఉంటాయంటే 150 రూపాయలున్న మందులను 350 రూపాయలకు అమ్ముతున్నారు. ఒరిజినల్ రేటుకు ఆసుపత్రులకు అనుబంధమైన మెడికల్ షాపుల్లోని ధరలకు ఎంతో వ్యత్యాసం ఉంటుంది. వీళ్ల ఆగడాలను తట్టుకోలేక కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. దేవరకొండలో వైరల్ ఫీవర్స్ డెంగ్యూతో జనం ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో ఇదే అదునుగా భావించిన మెడికల్ మాఫియా వారం రోజుల పాటు ఆసుపత్రిలో ఉంటే యాభై వేలకు పైనే మందులకూ ఖర్చు చేయిస్తున్నారు. అందులో అధికంగా యాంటి బయటిక్స్ మందులే ఉంటున్నాయి. ఫీవర్ వచ్చిందని ఎవరైనా వస్తే చాలు రూ.1000 మందులు రాస్తున్నారు. అసలు జనరిక్ మెడిసిన్స్ మాటే ఎత్తడం లేదు. డాక్టర్ ల తీరుపై పలు సంస్థల ప్రతి నిధులు ఫిర్యాదులు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దేవరకొండ నియోజకవర్గంలోనే మందులు ఉపయోగిస్తున్నారు అని సమాచారం. ఒక సర్వేలో దేశం



లోనే కాదు ఆసియా ఖండంలోనే టాప్ ప్లేస్ లో ఉన్నదంటే అర్థం చేసుకోవచ్చు పరిస్థితి ఎంత దారుణంగా ఉందని. కొందరు డాక్టర్ ల తీరు పై సీనియర్ వైద్యులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అడ్డగోలుగా రాస్తున్న మందులను నియంత్రించాల్సిన అవసరం ఉందంటున్నారు. మొత్తంగా దేవరకొండ నియోజకవర్గంలో 3 చీటీలు 66 గోలీలు అన్నట్లు సాగుతోంది మెడికల్ దందా. ఎవరైనా పేషెంట్ ఆసుపత్రికి వస్తే ఫార్మా కంపెనీల గిఫ్టులకు కక్కుర్తిపడి ప్రిస్క్రిప్షన్ నింపేసి తమకు అనుకూలమైన మెడికల్ షాపులకు పంపించేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఈ దందాను అరికట్టే చర్యలు తీసుకుంటారేమో చూడాలి.

## గిరిజన భవన్ కు తుంగతుర్తి లో భూమి కేటాయించాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి అక్టోబర్ 27(ప్రజా జ్యోతి)

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి





భూమి కేటాయించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద గిరిజన నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...గత కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం లో అప్పటి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ సహకారంతో తుంగతుర్తి లో కోటిన్నర రూపాయలతో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ భవన్ మంజూరి చేయడం జరిగిందన్నారు.టెండర్ ప్రక్రియ కూడ పూర్తి అయినా కూడా నూతన ప్రభుత్వం ఏర్పడి 10 నెలల అయిన స్థలం కేటాయించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు విరోజీ నాయక్, నరేష్ నాయక్,యాకు నాయక్, పుణ్య నాయక్,శంకర్ నాయక్,పులాని, గాజుల యాదగిరి,మట్టిపెల్లి వెంకట్,చింతకుంట్ల మనోజ్,వీరు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్ లో... బంగారు పతకం ఒడిసి పట్టిన శతమన్యు

మిర్యాలగూడ, అక్టోబర్ 27,( ప్రజాజ్యోతి ): రోలర్ స్కేటింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన చిన్నారి బట్టు శతమన్యు బంగారు పతకం సాధించి అందరిని అబ్బురపరిచాడు. హైదరాబాదులోని కూకట్పల్లిలో జి ఆర్ ఎస్ అకాడమీ వారు ఆదివారం నిర్వహించిన అంతర్ పాఠశాలల పోటీలలో 9 ఏళ్ల వయసులోపు విభాగంలో అత్యంత ప్రతిభ చూపి ప్రథమ స్థానం






సంపాదించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పట్టణంలోని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్ల కుమారుడైన శతమన్యు విశ్వభారవి హైస్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్నాడు. చిన్నతనం నుండి రోలర్ స్కేటింగ్ క్రీడ లో అత్యంత ప్రతిభ చూపుతూ ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయిలలో అనేక పోటీలలో పాల్గొని పతకాలు సాధించాడు. రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన శతమన్యును పాఠశాల అధ్యాపక బృందం తో పాటు, పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## సుందరీకరణ పేరుతో పేదలను ఆగం చేయొద్దు

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమైనవి?**

**హైదరాబాదును విశ్వ నగరంగా ప్రపంచానికి పరిచయం చేసింది మాజీ సీఎం కేసీఆర్**

**హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించం**

**ప్రజలకు అండగా బిఆరెస్ : మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)

మూసి సుందరీకరణ పేరుతో పేదలను ఆగం చేయొద్దు అని పేదల జోలికి పోకుండా మూసీ నదిని సుందరీకరణ చేయండి మేమే అందరిని అభినందిస్తామని మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సుందరీకరణ పేరుతోటి పేదల ఇల్లు కూలగొట్టడం సమంజసం కాదు ముందుగా వారికి ఆధారమైన చూపించి కూలగొట్టడం పద్ధతి అన్నారు. మా ప్రభుత్వంలో రైతుబంధు 10,000 ఇచ్చినాము మీ ప్రభుత్వం ఇస్తామన్న 15000 ఎక్కడ? ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ రెండు లక్షలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. కానీ ఇంతవరకు మాఫీ చేయలేదు ఎందుకు? జూలూరు నుండి పీలయపల్లి వరకు రోడ్డు ఎందుకు చేయడం లేదు? 1972- 73 ప్రాంతంలో మూసి నీళ్లు త్రాగేవాళ్ళం ఈరోజు ఆ మూసి అలా కావడానికి కారణం ఎవరు 60 సంవత్సరాలు పాలించిన పాలకులు ఎవరు? ప్రజలకు మీరిచ్చిన హామీలు ఏమైనవి అని ప్రశ్నించారు. హైదరాబాదును విశ్వ నగరంగా ప్రపంచానికి పరిచయం చేసింది మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో హైడ్రా పేరుతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఉండడానికి ఇల్లు లేకుండా వాళ్ళ జీవన స్థితిని దెబ్బతీశారు. మేము అభివృద్ధికి ఆటంకం కలిగించడం లేదు పేదలను ఇంకా పేదలుగా చేయద్దు అనేది మా బాధ. బిఆరెస్ పార్టీ పెదలకు అండగా ఉంటుందని బిఆరెస్ పార్టీ పేదల కోసం నిరంతరం పోరాడుతుందని ఇండ్లను కులగోడితే సహించేది లేదన్నారు. ఇప్పటికైన ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేయండి స్వాగతిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్క లింగస్వామి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి కందల సుధాకర్ రెడ్డి ముత్యాల మహిపాల్ రెడ్డి కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి దేవరాయ కుమార్ కుడికాల అఖిల బలరాం మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ ఉపేందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోతిగూడెంలో సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)

ఈ నెల నవంబర్ 5వ తేదీన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్ మిల్లులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీనే అన్నారు. మూసి జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి పాదయాత్రలు నిర్వహించింది సిపిఎం అన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరు అందించాలని పోరాడిందని, ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు గూడూరు బుచ్చిరెడ్డి మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య కలుకూరి బిక్షపతి బొడ్డు కిషన్ పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## టీవీల చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం: రైల్వే స్టేషన్ లో నిద్రిస్తున్న ప్రయాణికుడి దగ్గర నుంచి ఎల్ ఈడీ టీవీలను ఎత్తుకెళ్లిన కేసులో మహారాష్ట్రలోని కిన్వట్ కు చెందిన శంకర్ నాగూరావును అరెస్ట్ చేసినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 26వ తేదీన ధర్మాబాద్ కు చెందిన మాధవప్ప నిజామాబాద్ లో 32 ఇంచుల రెండు ఎస్ఈడీ టీవీలు కొని స్వస్థలానికి వెళ్లేందుకు రైల్వే స్టేషన్ కు వచ్చాడు. రాత్రి కావడంతో బుకింగ్ కౌంటర్ వద్ద టీవీలు పక్కన పెట్టుకొని నిద్రించాడు. ఈ క్రమంలో స్టేషన్ లోకి వచ్చిన శంకర్ నాగూరావు మాధవప్ప పక్కన ఉన్న రెండు టీవలను ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆదివారం ఉదయం ఒకటో నంబర్ ప్లాట్ ఫాంపై శంకర్ నాగూరావు టీవీలను చేతిలో పట్టుకొని అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఐడీ పార్టీ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, తాను టీవీలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. ఆర్పీఎఫ్ ఇన్ స్పెక్టర్ సుబ్బారెడ్డి, ఆర్ఎస్సై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ గ్రంథాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయం చైర్మన్



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):** ఆదివారం రోజున రెంజల్ మండలంలో గల గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. అలాగే విద్యార్థులు యువతీ, యువకులు, గ్రంథాలయంను ఉపగించుకోవాలని అన్నారు. మరియు గ్రంథాలయంలో అవసరమున్నా పుస్తకాలను వెంటనే సర్దుబాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నితిన్, మాజీ ఎంపీటీసీ రవి, కృష్ణ, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పార్టీలను ఏకం చేసిన టపాకాయల దందా

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఆ రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పటాకుల దందా పుణ్యమా అని ఆ రెండు పార్టీలకు చెందిన కొందరు నాయకులు కలిసి దుకాణాలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్లో ప్రతి ఏటా పటాకుల దుకాణాలను పట్టణ శివారులోని సిద్దుల గుట్ట వెనుక భాగంలో ఏర్పాటు చేస్తారు. ఈ సారి సైతం దుకాణాలు ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు వేరు వేరుగా ప్రయత్నాలు చేశారు. చివరికి రెండు పార్టీల నాయకుల మధ్య సయోధ్య కుదరడంతో ఒకే చోట ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. మొత్తం 50 స్టాళ్లకు గాను ఇరు పార్టీలకు 25 చొప్పున పంపకాలు జరిగిగినట్లు సమాచారం. ఒక్కో స్టాలుకు రూ.12,500 ధరను సైతం నిర్ణయించారని తెలిసింది. ఇంత జరుగుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం.

## ఇందూర్ జిల్లా క్రీడాకారులకు అడ్డా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

* ఇందూర్ జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లు
* క్రీడాలను, క్రీడాకారులను ప్రోత్సాహించడంలో నవంతు కృషి చేస్తా అర్బన్ ఎమ్మెల్యే వెల్లడి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జార్జియో బాటుమి లో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్ ఉషు టోర్నమెంట్ సబ్ జూనియర్, జూనియర్ కేటగిరిలో సిల్వర్, బ్రౌన్ మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్, ఫారియా ఖాన్, సాయి దిక్షిత్ లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాలకు పుట్టినిల్లని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన ఎండల సౌందర్య, నీకత్ జారిన, ఆనంద్ లాంటి వాళ్ళు ఎందరో ఉన్నారని గుర్తు చేసారు.
విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో కూడా రాణించడం వాళ్ళ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారని అన్నారు...ఉషు క్రిడాలో మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్, ఫారియా ఖాన్, సాయి దీక్షిత్ లు ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించాలని కన్న తల్లి తండ్రులకు, ఇందూర్ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడానికి కృషి చేస్తున్న అబ్దుల్ ఓమర్ ను ప్రతేకంగా అభినందించడం జరిగింది.

# బీసీ కమిషన్ బృందానికి ఘన స్వాగతం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, అక్టోబర్ 27 : తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఉమ్మడి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఆదివారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద బీ.సీ కమిషన్ బృందానికి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి,లు విచ్చేయగా, అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా అధికారులతో భేటీ అయ్యి స్థానిక పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం బీసీ కమిషన్ బృందం సభ్యులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం సందర్శన కోసం బాసర పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేసుకుని తిరిగి నిజామాబాద్ కు చేరుకోనున్న బీ.సీ కమిషన్ బృందం స్థానికంగా రాత్రి బస చేయనుంది. ఈ నెల 29 (మంగళవారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభిప్రాయ సేకరణ జరుపనున్నారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు.
మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా కమిషన్ కు నివేదించవచ్చని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. స్వాగతం పలికిన వారిలో బీసీ అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

## భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల..!



- కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం...
- 10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారు...
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని 15 వ వార్డుకి చెందిన టి అర్ యస్ నాయకుడు భూమేష్ యాదవ్ తో పాటు 21 మంది కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటి పల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల అని వికసిత భారత్ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. గత 10 ఏళ్ళ కాలంలో బీజేపీ కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యిందనీ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయ్యి 2 నెలలు కాక ముందే 10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారనీ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి లోని అన్ని వార్డులు బీజేపీ గెలిచి చైర్మెన్ బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు.

## ఊర చెరువు కట్ట మరమ్మతు పనులు



**రాజంపేట, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఊర చెరువు కట్టకు తెగుళ్ళు ఏర్పడటంతో, రైతులకు ఇబ్బందిగా మారింది. ఖరీఫ్ సీజన్‌లో వారి ధాన్యం కోతకు రావడంతో, వాహనాలు కట్ట మీదుగా రాకపోకలు సాగించేందుకు అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లడంతో, తక్షణమే కట్ట మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ గ్రామ అధ్యక్షులు ఆముదాల సురేష్ సమక్షంలో పనులు చేయించబడాయి.గ్రామ ప్రజలు, రైతులు ఈ చర్యకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గూగ్లోత్ వినోద్ కుమార్ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం



**రాజంపేట, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని నడమి తండా మాజీ సర్పంచ్ గూగ్లోత్ వినోద్ కుమార్, లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీలో ఆయనను నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లాయ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో నియమించిన బాధ్యతను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, జాతి సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు. త్వరలోనే జిల్లా మరియు మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా జీవో నెంబర్ 29ను రద్దు చేసి పాత జీవో 55ను కొనసాగించాలని కోరారు, ఎందుకంటే 29 జీవో ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు నష్టం జరుగుతుందని వివరించారు. తనను కార్యదర్శిగా నియమించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

* చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు

**రాజంపేట, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామానికి చెందిన 2003-04 బ్యాచ్‌కు చెందిన బసవన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా, చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చేరి, పదవ తరగతి అనంతరం తమ జీవితంలో ఎలా కొనసాగుతున్నారో పంచుకున్నారు. ఉద్యోగాల్లో స్థిరపడిన కొందరు, వ్యాపారం మరియు ఇతర రంగాల్లో కొనసాగుతున్న మరికొందరు ఈ సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శ్రీనివాస్, మురళీ, వినాయక్, అరుంధతి, శ్రీవాణి లను శాలువాతో ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల తర్వాత స్నేహితులు ఆనందంగా గడిపి, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్, భగత్, భాస్కర్, నాగరాజు, రంజిత్ రెడ్డి, మధు, సుజాత, పి సవిత, ప్రశాంతి ఎం, సవిత, శ్వేత, ఎస్, స్వప్న, ఈ సవిత, డి స్వప్న తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం విద్యార్థుల మధ్య స్నేహాన్ని పెంచడమే కాకుండా, మధురమైన జ్ఞాపకాలను పంచుకునేందుకు గొప్ప అవకాశం కల్పించింది.

## శ్రీ ధన్వంత్రి ఫెటల్ మెడికల్ సెంటర్, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్ సహారా శ్రీ ధన్వాన్తరి ఫెటల్ మెడికల్ సెంటర్, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జెనిటిక్ డిసార్డర్ పై అవగాహన సదస్సు శ్రీ ధాన్యంతరి హాస్పిటల్ హైదరాబాద్ రోడ్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ఫెర్నాండిస్ హైదరాబాద్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ జోష్న, డాక్టర్స్ ప్రశాంత్, డాక్టర్ మాధవి హాజరయ్యారు. డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ జన్యుపరమైన సమస్యలను ఈ సమయంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలా క్షుణ్ణంగా వివరించారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ గర్భస్థ శిశువుకు రోగాలను గుర్తించే సమయం, స్కానింగ్ ఏ సమయంలో చేయాలి అనే అంశాలపై క్లుప్తంగా వివరించారు.లయన్ క్లబ్ జోన్ చైర్మన్ విజనంద్, కార్యదర్శి ధనుంజయ రెడ్డి, రామారావు, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ చైర్మన్ లయన్ ఉదయ సూర్య భగవాన్, డైరెక్టర్ పోశెట్టి కోఆర్డినేటర్ వినోద్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ బాపు రెడ్డి కన్నుమూత



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ప్రముఖ వైద్యుడు డాక్టర్ జాల బాపురెడ్డి(75) ఆనారోగ్యంతో కన్నుముశారు. గత కొంతకాలంగా లివర్ సెల్ క్యాన్సర్ తో బాధపడుతున్న డా.బాపురెడ్డి శనివారం రాత్రి హైదరాబాద్ లో చనిపోయారు. ఫిజిషియన్ గా నాలుగు దశాబ్ధాలు పైగా వైద్య సేవలందిస్తున్న బాపురెడ్డి నిజామాబాద్ జిల్లాలో సుపరిచితుడు. పూర్వపు కరీంనగర్ జిల్లా ఇల్లంతుకుంట మండలం అనంతగిరికి చెందిన డా.బాపురెడ్డి నిజామాబాద్ కేంద్రంగా ఎం.డి. ఫిజిషియన్ వైద్యుల్లో ప్రముఖులు. డా. బాపురెడ్డికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో బాపురెడ్డి ఒకరు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాలో బాపురెడ్డి అత్యంత ఆప్తుడు. టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లారు. బీజేపీ ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు సమన్వయకర్తగా పని చేశారు. ఐఎంఏలోనూ సీనియర్ పలు పదవులు అలంకరించారు. డా. బాపురెడ్డి మృతి పట్ల వైద్యులు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## రేపు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఎల్లారెడ్డి అక్టోబర్ -27(ప్రజా జ్యోతి )** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రేపు ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని ముత్యపు రాఘువుల ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రక్తదాన శిబిరానికి పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత పాల్గొని రక్తదానం చెసిన వారికి ప్రశంస పత్రలను అందజేస్తామని అన్నారు.ఆమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు.అమరుల త్యాగ ఫలంగానే ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు.రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయముగా రక్త దానం చేయాలన్నారు.

## రోడ్లపై ధాన్యం కుప్పలు వెయ్యద్దు

పోలీస్ వారికీ రైతులు సహకరించాలి :ఎస్ఐ సాయన్న.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు రేయింబావాళ్ళు కష్టపడి పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డు పై ఆరపోసి ప్రమాద లకు కారణం కాకూడదని రెంజల్ ఎస్ ఐ సాయన్న అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం అరబోయ్యారాదని హెచ్చరించారు.వాహనదారులు కొ న్ని సందర్భాలల్లో చూస్కోకుండా ధాన్యం కుప్పలను ఢీకొని ప్రమాదాల బారిన పడే ఆస్కారం ఉందన్నారు.రాత్రి వేళల్లో వాహనదారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరన్నారు. కా బట్టి రైతులవ్వరు కూడా రోడ్డుపై వరి ధాన్యం ను ఆరాబో యారాదని కోరారు.రైతులు పోలీస్ వారికీ సహకరించాలన్నా రు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన దోమకొండ కోట విద్యార్థులు



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** రాష్ట్రస్థాయిగా పోటీలకు దోమకొండ కోట విద్యార్థులు ఎంపికయ్యారు. ఎస్జిఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు దోమకొండ మండల కేంద్రంలోని కోట విద్యార్థులు నవీన్, రుత్విక్ ఎంపికైనట్లు కోచ్ ప్రతాప్ దాస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ, ఈనెల 29న కరీంనగర్ జిల్లాలోని కొత్తపేట మినీ గ్రౌండ్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ ఆర్చరీ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

* ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యోగా భవన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అనంతరం విద్యార్థుల యోగా ఆసనాలను అలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగ జీవితంలో ఒక భాగం అని యోగాతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత బదిలీ...!



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెను వరంగల్ జిల్లాకు బదిలీ చేశారు. కాగా ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న ఆమె కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో కమిషనర్ నిక్కచ్చిగా వ్యవహరించడమే బదిలీ కావడానికి కారణమనే ప్రచారం జరుగుతోంది. ఇందిరమ్మ కమిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇచ్చిన పేర్లు కాకుండా కాంగ్రెస్ నాయకుల పేర్లు రావడంపై కౌన్సిలర్లు కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేయగా ఇన్ చార్జి మంత్రి ఇచ్చిన పేర్లను ఫైనల్ చేశామని కమిషనర్ చెప్పడం కూడా బదిలీకి ఒక కారణమని పొలిటికల్ వర్గాల్లో చర్చ సాగుతోంది. మరోవైపు కామారెడ్డికి కొత్త కమిషనర్ ఎవరు రాబోతున్నారనేది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ పని చేయాలంటే రాజకీయ నాయకుల ఒత్తి ళ్లు తట్టుకోవడం అంత సులువు కాదన్న వాదన వినిపిస్తోంది.

## పోలీసుల సేవలు మరువలేనివి



**చేర్యాల ప్రజాజ్యోతి:** సమాజ సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలు ఎంతో గొప్పవని వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల గౌరవాధ్యక్షులు మీస వెంకటేశ్వర్లు అన్నారు.వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల రక్తదాన్ సేవ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరులకు నివాళిగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేర్యాల ప్రాంత రక్తదాతల ద్వారా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , బాల భాస్కర్, నితీశ్, అమరేందర్ రెడ్డి, సిద్దారెడ్డి, రక్తదాతలు సిద్ది శ్రీనివాస్, అరవింద్, పరమేశ్వర్,నరిగె శ్రీనివాస్, రజనీకాంత్, గణేష్, కర్ణాకర్, రాజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందెభాస్కర్ కుటుంబాన్ని పరమర్శించిన సుల్తాన

* ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.



**రాయపోల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి** మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమకారుడు కళాకారుడు అందె భాస్కర్ తండ్రి కామ్రేడ్ అందె బాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ వారి స్వగ్రామం అందెలో కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కామ్రేడ్ బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ కామ్రేడ్ బాలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. బాలయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన..

**రాయపోల్ మండల**
**తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి**
**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు**
**హనుమండ్ల రాజిరెడ్డి**



**రాయపోల్ అక్టోబర్ 27 ప్రజాజ్యోతి:** రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ పిట్ల స్వామి తండ్రి బాలయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాయపోల్ మండల తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి. ఎల్కల్ గ్రామ అధ్యక్షులు మల్లేశం మాజీ రైల్వే బోర్డు మెంబర్ రేకుల లక్ష్మిరెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గణేష్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇలాంటి ఆపద వచ్చిన పార్టీ ఆదుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఏ పార్టీలో లేనివిధంగా బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధిని ఉద్యమ నాయకులు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. పేద ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## కొండపోచమ్మకు భక్తుల సందడి



**జగదేవపూర్,అక్టోబర్27(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలంలో కొండపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం కొమురెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు మధ్యాహ్నం కొండపోచమ్మకు ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, నాయకులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కనకయ్య, లక్ష్మణ్, సుధాకర్, హరి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి పరామర్శ

**జగదేవపూర్, అక్టోబర్27(ప్రజాజ్యోతి)** కుకునూరు పల్లి మండలంలోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన శాస్త్రిక అనే యువతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్ చార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతిరాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కనకయ్య మాజీ వైస్ ఎంపిపి భగవాన్, మాజీ సర్పంచ్ రాజగౌడ్, నరేందర్ రెడ్డి, దుర్గ రెడ్డి, గోపాల్ రెడ్డి , సంతోష్ చారి మల్లారెడ్డి బాల మల్లు రాజు తదితరులున్నారు.

# అబద్ధాపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది



**కాంగ్రెస్ అధికారంలోకి వచాక ఉద్యోగులకు**
**ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టింది**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 127 మందికి 28.65 లక్షల రూపాయిల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రబీకి, యాసంగికి రైతు బంధు ఇచ్చారన్నారు.అబద్ధాపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ మూడుసార్లు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు.ఆడపడచులకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు .నిరుద్యోగ యువతకు ఏడాదిలోపు లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. అని అధికారంలోకి వచ్చి 11 నెలలు కావొస్తుంది.. కానీ, 25000 ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. పిఆర్సి కూడా ఇవ్వలేదన్నారు. పేదలకు ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇళ్లను కూలగొడుతున్నారన్నారు.కేసీఆర్ హయాంలో సర్కార్ దవాఖానలో ఆడపిల్ల పుడితే.. 13వేల రూపాయలు ఇచ్చి, కేసీఆర్ కిట్ ఇచ్చి, తల్లిబిడ్డను క్షేమంగా ఇంటివద్ద చేర్చే వారన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 13వేల రూపాయలు ఇవ్వట్లేదు. కేసీఆర్ కిట్ ఇవ్వట్లేదు. అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

* భద్రతా ప్రమాణాలు పాటించాలి
* అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
* పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** జిల్లా లో అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధిలోని ఆయా గ్రామాలలో ఎ లాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకునే షాప్ లో యజమానులు సంబంధిత ఏసిపి, ద్వారా తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.

షాపుల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని రకాల సేఫ్టీ మెజర్స్ తీసుకోవాలని. బాణాసంచా దుకాణాలతో ప్రజలకు ఏదైనా ఇబ్బందికరంగా ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు కాల్ చేసి వివరాలు తెలపాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ సూచించారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

* రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.
* రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం చాలా దారుణం
* వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలి
* మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి.



**రాయపోల్.** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మండల సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు రూ.2500 పంపిణీ, పించన్ల పెంపు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం రబీ సీజన్లోనైనా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందన్నారు. దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన హామీలన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం వృద్ధులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సాయిబాబా స్ఫూర్తితో పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు గొంతు విప్పాలి



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** ప్రొఫెసర్ సాయిబాబా ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లి పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రచయితలు గొంతు విప్పాలని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఇటీవల మరణించిన సామాజిక ఉద్యమ నేత ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబా సంస్మరణ సభజరిగింది. తెలంగాణ పౌరహక్కుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకుడు జి. సత్తయ్య అధ్యక్ష్యతన జరిగిన సంస్మరణ సభలో తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు,సాయిబాబా కూతురు మంజీర, రచయిత దారం మల్లా రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం, మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు కె. రంగాచారి, ప్రజా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకుడు రాజ నర్సింహ, సీపీఎం నాయకుడు గోపాల స్వామి,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,భారత దేశభక్త ప్రజా తంత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రమౌళి,విరసం నాయకుడు రామచంద్రం,కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అభినవ్,డీటీ ఎఫ్ నాయకుడు రాజి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కూతురు రాజిరెడ్డి, డి బీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పి. శంకర్, గొల్ల కుర్మ యాదవ సంఘం రాష్ట్రం నేత పోచబోయిన శ్రీహరి, పిడిఎసు నా యకులు వి . సంతోష్, శ్రీకాంత్, కవి, రచయిత పొన్నాల బాలయ్య,AISF నాయకుడు జనార్థన్ ,కాంగ్రెస్ నాయకుడు ఆకుల దే వెందర్ ప్రసంగించారు.వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జీ. ఎన్ సాయిబాబా తన జీవితాంతం ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశాడని అన్నారు. దేశ సంపద, సహజ వనరులు కార్పొరేట్ శక్తులకు కాకుండా ఈ దేశ ములవాసులకు, ఆదివాసులకు,పేద ప్రజలకు దక్కాలని సాయిబాబా తపన పడ్డాడని తెలిపారు.. ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా ఉద్యమాలపై అణిచివేత కు వ్యతిరేకం గా పోరాటం చేశాడని అన్నారు.. గ్రీన్ హంట్ కు వ్యతిరేకం గా, కగార్ యుద్దానికి వ్యతిరేకం గా ప్రజా స్వామిక వాదులను కూడగట్టి పోరాటం చేశాడని అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకం గా సాయిబాబా గొంతు విప్పాడని అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం సాయిబాబా పోరాటం చేశాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర నిర్వహించాడని అన్నారు..ఆయన చేసిన పోరాటాలు గిట్టని ప్రభుత్వాలు ఆయన పై కక్ష కట్టి ఉపా చట్టం కింద అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని అన్నారు.. 90 శాతం అంగ వైకల్యం తో ఉన్న సాయిబాబా కు బెయిల్ ఇవ్వకుండా

# కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిండు అందుకే రైతుబరోసా ఆలస్యం

**-జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్**



**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిండు అందుకే రైతుబరోసా ఆలస్యం అవుతుందని జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ అన్నారు. ఆదివారం జోగిపేటలో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని అభినందించారు. అనంతరం వారు రైతు బరోసా పై స్పందిస్తూ రైతు బరోసా విషయంలో ప్రతిపక్షాలు పెడబొబ్బలు పెడుతున్నాయని, ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీకందరికీ తెలుసు గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతను బట్టి ఒక్కొక్కటిగా అన్నీ హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ఆలస్యం అయినా తప్పకుండా రైతులకు ఎకరాకు 7500 అందుతుందని ఎవరూ ఈ విషయంలో దిగులుపడవద్దని అన్నారు.

**-హైవే గా అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డు**

అల్లాదుర్గం నుండి మెటల్ కుంట రోడ్డు హైవేగా అభివృద్ధికి చేసేదుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఈ రోడ్డు వేయడం కోసం తాను దామోదరతో కలిసి కృషి చేసినట్లు తెలిపారు. అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డు హైవే గా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో తాను ఎంపిగా ఉన్నపుడు 161 హైవేకు అనుమతులు తీసుకురావడం కోసం తాను చేసిన కృషిని ఈ సందర్బంగా గుర్తుచేసారు.

**-అందోలు అభివృద్ధిలో తన వంతు పాత్ర**

అందోలు అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ అన్నారు. అందోలు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అవసరమైన నిధులు తేవడంలో మంత్రి దామోదర తో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఎంపీ నిధులతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు బరోసా ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**రాయపోల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి** బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ మేనకోడలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు హిందూ- నవీన్ గౌడ్ లను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, రాయపోల్ మాజీ అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్, మంకిడి స్వామి, గజ్వేల్ రామచంద్రం, నాయకులు నీల స్వామి, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, నమసాని స్వామి, ఉదయపూర్ నర్సింలు, రామ్ సాగర్ వెంకట్ గౌడ్, మల్లేశం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 1కె రన్



**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 1కె రన్ నిర్వహించారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక స్టేడియం గ్రౌండ్ నుంచి కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కె .అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, మండల విద్యాధికారి బండి కృష్ణ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, లెక్చరర్లు ఉపాధ్యాయులు వెంకటేశం, విట్టల్, త్రినాథరావు, నవీన్, కుమారస్వామి, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## మరిన్ని నిధులు ఇవ్వండి

* ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రజాజ్యోతి:** నారాయణఖేడ్ ప్రాంతాన్ని మరిన్ని నిధులు ఇచ్చి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటి లిస్టులోనే ఖేడ్ ప్రాంతానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మా ప్రాంతానికి అనేక నిధులు ఇచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందించగలదని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనూరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రెటరీ సస్పెండ్




**నారాయణఖేడ్, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని సంజీవనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ సెక్రటరీ జే మహేష్ రెడ్డి సస్పెండ్ చేసినట్లు డిసిసి బ్యాంక్ జిల్లా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.5,94,691 దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక విచారణ వెల్లడైంది. అతనికి విధుల నుంచి తక్షణం తొలగిస్తున్నట్లు ఒక ప్రకటన తెలిపారు.

## అందోల్ ఏరియా ఆసుపత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీ

**అందోలు, అక్టోబరు27 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆదివారం జోగిపేట పట్టణంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంకు మంత్రి హాజరై, తిరుగు ప్రయాణంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను కలియ తిరిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆస్పత్రి వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రిలోని రోగులతో మంత్రి మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామన్నారు.



## బీరప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

తాండూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:- తాండూరు మండలం గోనూర్ గ్రామ



శివారులోని శ్రీశ్రీశ్రీ శివయోగి శ్రీ గురు భీరప్ప స్వామి ఆశ్రమానికి చేరుకున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సుక్షేత్రం – మాచనూర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరికి దైవచింతన ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు స్వాగతం పలికిన స్వేరో సభ్యులు

పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):
పరిగి మీదుగా గుర్మిట్కాల్ విద్యా సంస్థ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ (మాజీ ఐపీఎస్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కార్యదర్శి) పరిగిలో అల్పాహారం తీసుకున్న తర్వాత ప్రవీణ్ కుమార్ తో మాట్లాడుతూ స్వేరో నెట్వర్క్లోభాగంగా పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించి వారిని అత్యున్నతమైన వివిధ రంగాలలో రాణించేలా అందరూ ప్రయత్నించాలని తద్వారా




బడుగు బలహీనవర్గాల విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, తెలంగాణ ఉ ద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, స్వేరో ఇంటర్నేషనల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్ స్వేరోస్ జిల్లా నాయకులు వెంకటయ్య, బుచ్చన్న, రాజేందర్, బోడ వెంకటేష్, నర్సింలు, కృష్ణ, గెజిటెడ్ హెచ్ యం బసిరెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్

లలితాంబిక దేవి 16000 వేల రూపాయాలువిరాళం

నందిగామ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):
అమ్మవారి కృప భక్తులందరికీ ఉండాలని చాకల్దనిగుట్ట తండా సర్పంచ్ జటావత్ రాజు అన్నారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని రాఘ్య తండాలో నూతనంగా నిర్మిస్తున్న లలితాంబిక దేవి గుడీ నిర్మాణికి 16000 వేల రూపాయాలుఅందజేసినట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుడి కృప భక్తులందరూ చల్లగా మాజీ సర్పంచ్ రాజు అన్నారు.అందువల్ల నా



వంతు సహాయ అర్థంగా నేను సహాయాన్ని అందిస్తున్నాను.ఆ భగవంతుడి కృపతో ముమ్ముందు అనేక దైవ కార్యక్రమాలకు చేసుకుంటామని ఆయన సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధా లక్ష్మణ్ నాయక్,మోహన్ నాయక్,శంకర్ నాయక్,రాజు గురుస్వామి, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వం విజయవంతం చేద్దాం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

నందిగామ, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):
బిజెపి సభ్యత్వం విజయవంతం చేద్దామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు



విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నందిగామ మండలం మేకగూడ, రంగాపూర్, సీహెచ్ తాండ, నందిగామ, అంతిరెడ్డి గూడ, అప్పరెడ్డి గూడ, చెగూర్ గ్రామాల్లో 20 పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ
ఈ నెల 31 వ తేదీతో సభ్యత్వ నమోదు చివరి తేదీ కనుక ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు చేసుకొని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ లలో ఇద్దరు క్రియాశీలక సభ్యులు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనించి బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మొండి చెయ్యి చూపిందని అన్నారు.
భవిష్యత్తు లో తెలంగాణ లో బిజెపిదే అధికారం అని అన్నారు.
ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు చేగు సుధాకర్, మోహన్ సింగ్, మహేందర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్,రాములు, భాను,అన్నారం రాజు, సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని మరింత బలోపేతం చేస్తాం

-బిజెపిపై మొగ్గు చూపుతున్న యువత
-సభ్యత నమోదులో మేమే నెంబర్ వన్
-మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం
-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్

తాండూర్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :-
బిజెపి సభ్యత్వ నమోదులో జిల్లాలోని నంబర్ వన్ స్థానంలో నిలుపుతామని జిల్లా కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ ధీమా



వ్యక్తం చేశారు. బిజెపి తాండూరు మండల అధ్యక్షుడు ప్రభు శంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఆదివారం రోజు మండలంలోని చింతామణి పట్నం , చెంగోలు, పర్వతాపూర్, గౌతాపూర్ గ్రామాలలో మొబైల్ యాప్ ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి మండలంలో బలమైన క్యాడర్ ఉందని పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి ఘన విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం వెనక ప్రతి కార్యకర్త శ్రమ ఉ ందన్నారు. అంతే గాకుండ రాబోవు రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ మెజారిటీ సీట్లు సాధించాలనే లక్ష్యంతో కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు .దేశాన్ని సుదీర్ఘ కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ



కుటుంబ వారసత్వ రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి కుంభకోణాలు చేసి దేశ ఆర్థిక అభివృద్ధిని అడ్డుకుందని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పరచాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజలందరూ మూడోసారి కూడా తీర్పునిచ్చారు అన్నారు. యువకులు పెద్ద మొత్తంలో బిజెపిలో చేరాలని పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు శాంత కుమార్ ,నాయకులు వడ్ల విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గౌతాపూర్ సాయిరెడ్డి ,కిరణ్ ముదిరాజ్, కురువ మల్లేష్, రవికుమార్, మల్లికార్జున్ లు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో... ..గిరిజనుల పై పోలీసులతో లాటి చార్జీ ఇదేనా ప్రజా పాలనా?

బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్

పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):
కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లోని రోటి బండ తండా వాసుల భూములను ఫార్మా కంపెనీ అభివృద్ధి పేరు తో



పోలీసుల ద్వారా దాడి చేయించి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోవాలని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి పేరు తో పేదల భూములు లక్కోవడంను గట్యా నాయక్ తీవ్రంగా వ్యతిరేకంచారు. రైతు లకు ఉన్న ఒక ఎకరం, రెండు ఎకరాలు భూములను ప్రభుత్వం లాక్కుంటే వారికీ జీవనం ఎలా, నియోజకవర్గంలో భూస్వాముల దొరల భూములు వేయిల ఎకరాలు ఉన్నాయి కదా కేవలం పేదలను మాత్రమే టార్గెట్ చెయ్యడం ప్రజా పాలన కాదని అన్నారు. ప్రభుత్వం తీరును ఇప్పటికైనా మార్చుకోవాలి లేదంటే తర్వాత జరిగే పరిణామలకు ప్రభుత్వమే బాధ్యతలు వహించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో వివిధ పార్టీ లను ప్రజా సంఘాల ను కలుపుకొని సెక్రటేరియట్ ను ముట్టడిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, మూడవత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లపుడు ముందుంటుంది :జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):
శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి నందు ఉచిత కంటి పరీక్షలు,వైద్యం,మందుల పంపిణీ మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు అనంతరం నిర్వాహకులను,వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు.
కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని,అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని అపోలో హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి




వివరించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు సురేందర్, అనిల్,రోహిత్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ పి.శ్రీనివాస్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ రాష్ట్ర ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్,నల్లగండ్ల ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్,హనుమంతు,సతీష్ చారి,శివనంద రెడ్డి,ప్రాతిష్ యాదవ్,కిరణ్,అంకుష్ సింగ్,సాయినాథ్,శ్రీకాంత్ యాదవ్, సంగమేశ్ గోపాల్,దేవేందర్,మూర్తుజ తదితరులు పాల్గొన్నారు.


## లింగంపల్లి రైల్వే బ్రిడ్జి ముంపుకు దొరకని శాశ్వత పరిష్కారం

నీటిని ఎటు పంపియాలో తెలియక తలలు పట్టుకుంటున్న అధికారులు

శేరిలింగంపల్లి, అక్టోబర్27 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద



వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా వెంకట్ రెడ్డి కాలనీలో బాక్స్ బ్రిడ్జ్ వేసి అటు గుండా నీరును పంపించడానికి ప్రయత్నిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు. వెంకట్ రెడ్డి కాలనీ మంచిగా ఉన్న డ్రైనేజీని రోడ్డును తవ్వి డ్రైనేజీ వాటర్ ను పంపించడానికి ప్రయత్నిస్తున్న రాజకీయ నాయకులు



జిహెచ్ఎంసి అధికారులు. అసలు రైల్వే బ్రిడ్జి కింద నీరును ఎక్కడ పంపించాలో తెలియక తలలు పట్టుకుంటున్న అధికారులు. వెంకట్ రెడ్డి కాలనీవాసులు వెనకాల పెద్ద కాలువ ఉంది. బ్రిడ్జ్ నుండి తెచ్చి ఆ కాలువను మెయిన్ రోడ్డు తవ్వి లక్కీ వైన్స్ ముందు నుండి ఆ కాలువలోకి కలిపారు. దానిని వదిలిపెట్టి మంచిగా ఉన్న రోడ్డును డ్రైనేజీని పగలగొట్టి కొత్తగా డ్రైనేజ్ వేయడం ఎంత సమంజసం అని కాలనీవాసులు అంటున్నారు. ముందు చిన్నగా ఉన్న డ్రైనేజ్ ని తీసి సిమెంట్ పైపులతో పెద్దగా వేశారు.ఆ డ్రైనేజీ వేసి నాలుగు సంవత్సరాలు కూడా కాలేదు ఇప్పుడు మళ్లీ రోడ్డును డ్రైనేజ్ ను తవ్వి బాక్స్ బ్రిడ్జి వేస్తున్నామంటున్నారు. ఆ డ్రైనేజీ పనులు చేపట్టితే ఇక్కడ మేము ఎలా ఉండాలి అని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీ తో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో మొరపెట్టుకుంటున్నారు. రెండుసార్లు జెసిబి వస్తే వెనక్కి కూడా పంపించారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అసలు సమస్య ఎక్కడ ఉందో ఆలోచించి ఎక్కడినుండి వాటర్ వెళ్లాలి అని ఆలోచించి సమస్య పరిష్కార దిశంగా చేయండి అని ఇక్కడి కాలనీవాసులు అంటున్నారు ఎక్కడపడితే అక్కడ వచ్చి తొవ్వడం సమస్యలు పెంచడం కాదు సమస్య పరిష్కార దిశగా ఆలోచించండి అని ఇక్కడ పెద్దలు కాననివాసులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, సుదర్శన్ రావు, రమేష్, నీలి జ్ఞానేశ్వర్,సిహెచ్ కృష్ణ,శ్రీను యాదవ్,మల్లేష్ యాదవ్, విజయ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా

కేశంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:
పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని కేశంపేట గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన కోట చందు ఆదివారం మండల కేంద్రంలో పద్మశాలి నూతన సంఘాన్ని



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా కోట చెందు, ఉపాధ్యక్షులుగా గంజి సుధాకర్, గంజి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శులుగా ఉడుత హరికృష్ణ, నారని శ్రీనివాసులు. కోశాధి కారిగా కోట రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలను ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పైన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గంజి చెంద్రయ్య, పాలది రమేష్, నారని శ్రీకాంత్, ఉడుత బాలకృష్ణ, సామల అంజయ్య , ఉప్పల చంద్రశేఖర్, పాలాది భాస్కర్, గడ్డమీది సాయి, కోట వెంకటేష్, సామల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం కోసం ప్రభుత్వ ధ్యేయం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

జోగిపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన దామోదర్ రాజనర్సింహా

రైతుల సంక్షేమం కోసం పనిచేసి పాలకవర్గం రైతుల మెప్పు పొందాలి

రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే సన్న రకాలకు ప్రాధాన్యత

సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ అందజేస్తోంది

బోనస్ ఇవ్వడం ద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సంగారెడ్డి , అక్టోబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-
తెలంగాణ ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం జోగిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి





జాహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు."రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాలు అభివృద్ధి పథంలో ముందంజ వేస్తాయి" అని మంత్రి అన్నారు. సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక దృష్టితో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి రైతు అభివృద్ధి చెందేలా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.
జోగిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మార్కెట్ యార్డు పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేసి, మార్కెట్ యార్డు కు పేరును తీసుకురావాలన్నారు. రాష్ట్రంలోని జోగిపేట మార్కెట్ యార్డుకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడమే తమ పథకాల ప్రధాన లక్ష్యమని వివరించారు.రైతుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలులో ఉన్నాయని మంత్రి వివరించారు. పంటలకు మద్దతు ధరను నిర్దేశించి రైతుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు కనీస ధరకు తమ పంటలను విక్రయించేలా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రైతులు తగిన ప్రతిఫలాన్ని పొందేలా ఈ చర్యలు ఉపయోగపడుతాయని అన్నారు.
సంస్కరణలలో భాగంగా సన్న రకం ధాన్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతున్నామని మంత్రి వివరించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ .500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు అవసరమైన విత్తనాలు మరియు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసేందుకు మార్కెట్ కమిటీలు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయడంలో సహకరించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు మార్కెట్ కమిటీలను మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అవసరమైన సేవలను సమర్థంగా అందించడంలో, ప్రభుత్వం, రైతులకు మధ్య వారధిగా వ్యవహరించడంలో మార్కెట్ కమిటీల పాత్ర ప్రాధాన్యతగలదని చెప్పారు. రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా కమిటీలు సమర్థంగా తమ విధిని నిర్వహించాలని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అంకితమై ఉందని, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి చెప్పారు. రైతుల కోసం తీసుకొచ్చిన పథకాల ఫలాలు వారి జీవితాల్లో మార్పును తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ యార్డు అధికారులు, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చౌటకూర్ బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి అక్టోబర్ 27:
చౌటుకూరు గ్రామ శివారులోని ఎన్హెచ్ 161 పైన చౌటుకూరు బ్రిడ్జి వద్ద 23/10/2024 నాడు రాత్రి అందాజు 8 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి అందాజుగా వయసు 30 సంవత్సరాలు ఇతడిని ఏదో గుర్తు తెలియని వాహనం గుద్దడం వల్ల తలకు రక్తదాయమైనది ఇతడిని వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించడం జరిగినది తర్వాత



ఇతను చికిత్స పొందుతూ నిన్న రాత్రి అనగా 26 అక్టోబర్ 2024 సుమారు 7:30 గంటలకు చనిపోవడం జరిగినది కావున ఇతడిని ఎవరైనా గుర్తుపట్టితే పుల్కల్ పోలీస్ వారికి తెలపాల్సిందిగా కోరుచున్నాము.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.

హుజురాబాద్, అక్టోబర్27,ప్రజాజ్యోతి :
అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు పది లక్షల విలువ చేసే ఎల్.ఒ.సీ లను,సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు,వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఆర్థిక భారం భరించలేక ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆదివారం చెక్కులు అందజేశామని, ప్రతి నిరుపేద కి భాద్యతగా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు..నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్యలు ఉన్నా అండగా ఉంటామని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని అన్నారు..సీ ఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల హామీలు అమలు చేయండి

వీణవంక అక్టోబర్ 27: (ప్రజాజ్యోతి)
ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వీణవంక ఉద్యమ కారులుఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికల సమయంలో మాకు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు



చేయాలని కోరుతున్నము. 250 గజాలు స్థలం,పెన్షన్ లను వెంటనే అమలు చేయాలి.వచ్చే శాసన సభ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తాము చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలన్నారు.ఉద్యమ కారుల మండల పోరం అధ్యక్షుడు పేరుమాండ్ల సంపత్,కండె మహేందర్,సంఘి గట్టయ్య ,చింతల రాజిరెడ్డి,కుమార్ తదితరులు ఉన్నారు.

## చల్లూరు మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు

వీణవంక అక్టోబర్ 27: (ప్రజాజ్యోతి):
వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో 85వ బూత్ లో మన్ కీ బాత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు పాల్గొని





మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం ప్రతి కార్యకర్త పనిచేయాలని సభ్యత్వం కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ చెన్నమాధవునీ నరసింహారావు,మండల నాయకులు పెద్ది మల్లారెడ్డి,ముత్యాల రవి బూత్ అధ్యక్షులు బుర్ర సదానందం బొంగోని అజయ్,గుడెపు శివ,బోదాసు రాజయ్య , రవి,శంకర్,నవీన్,హరీష్, గోపి,మనీ,అరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఖని లో హమాలీ కార్మికుల నిరసన

గోదావరిఖని , అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)
రామగుండం కార్పొరేషన్ కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలు



ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూలీ రేట్లు పెంచకుంటె ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా (ఏఐటియుసి) అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ మాట్లాడారు.గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో దాదాపు రెండు వందల మంది హమాలీ వర్కర్స్ హెూల్ సేల్ వ్యాపారుల వద్ద ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వారికి మూడు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని తెలిపారు. కూలీ రేట్లు పెంపు కాలపరిమితి ముగిసి సంవత్సరం గడిచినప్పటికి ఇప్పటి వరకు కూలీ రేట్లు పెంచలేదని,పలుమార్లు రేట్లు పెంచాలని లేఖలు ఇచ్చినప్పటికి ఇలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గౌస్ ఆరోపించారు. చాలిచాలని కూలి రేట్ల చెల్లింపు తో, వారు మార్కెట్ లో ఉన్న అధిక రేట్ల వల్ల నిత్యావసర వస్తువులు తెచ్చుకోలేక అనేక అవస్తలు పడుతున్నారని వాపోయారు.తక్షణమే హెూల్ సేల్ వ్యాపారులు స్పందించి హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షం లో ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య,రాంచందర్, సతీష్, ఎం.డి.జానీమియా పాల్గొన్నారు.

# వాగ్దేవి అభిమతం సమాజ హితం

### సేవా కార్యక్రమాలలో సాటి లేని మేటి వాగ్దేవి వనిత క్లబ్.

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
ఉగాది పర్వదినం రోజున కరీంనగర్ లో ప్రారంభమైన వాగ్దేవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఆరు నెలల్లోనే 70 కిపైగా




కార్యక్రమాలు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతోంది.
వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ నిర్వహించిన విశిష్ట కార్యక్రమాలు సమాజ హితాన్ని చాటి చెబుతున్నాయి.ఎన్నికల సమయంలో ఓటు విలువ తెలిపే కరపత్రాన్ని ముద్రించి అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కు పంచి ఓటు పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించారు. వాగ్దేవి వనితా క్లబ్ చేపట్టిన మరొక విశిష్ట కార్యక్రమం పున్నమి రోజు కుంకుమ పూజ. "పున్నమి రోజు కుంకుమ పూజ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ఆలయాలలో క్లబ్ సభ్యులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అంగన్వాడి నిర్వహించిన బాలామృతం సీమంతం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు.శ్రీ రామ నవమి రోజున సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి బంగారు పుస్తెలు మట్టెలు స్థానిక వావిలాలపల్లి రామాలయంలో అందజేశారు. అలాగే సారెను అమ్మవారికి సమర్పించారు. క్లబ్బు పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఉగాది రోజున జరిగిన సందర్భంగా పంచాంగ శ్రవణం, సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం పంపిణీ చేశారు. వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రతి వారం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న బాల గోకులంలో అనాథ బాలలకు డిక్షనరీలను అందజేశారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాతృ పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా మేళ తాళాలతో మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో వంట సామాను వితరణ చేశారు. ఆలయాల సందర్శనల్లో భాగంగా కొండపాక అష్టాదశ శక్తి పీఠాల టెంపుల్, కాసంపేట మనసా దేవి ఆలయ సందర్శన, పారువెల్ల లక్ష్మీ గణపతి ఆలయ సందర్శన కోసం క్లబ్ సభ్యులను తీసుకువెళ్లారు. అపోలో హాస్పిటల్ వారి సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతోపాటు ఇతర క్లబ్ సభ్యులకు మొక్కలను అందజేశారు.లక్ష్మీ గణేశా చండి గోసేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలలో



పితృ దోష పరిహార పూజ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులతో నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ చేశారు.
మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల వితరణ కార్యక్రమాన్ని క్లబ్ పక్షాన ప్రత్యేకంగా నిర్వహించారు.
ఉదయాస్తమాన సేవల కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారి ఆలయంలో పావు కిలో వెండి సమర్పించడంతో పాటు ఒక తోపుడు బండి ఇచ్చారు. అంధుల ప్రభుత్వ పాఠశాలలో బ్లైండ్ స్టిక్స్ అందజేశారు. పాఠశాల పిల్లలకు నోట్బుక్ లు, కంపాస్ బాక్సులు అందజేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి మాస్కులు అందజేశారు. అంబేద్కర్ స్టేడియంలో క్లబ్ సభ్యులకు చెస్, బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వైద్యులను సన్మానించారు. ఆషాడ మాసం మెహందీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. స్థానిక సాత్విక హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మహిళా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పూరి జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రసాదాలు సమర్పించారు. స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూర్వ అధ్యక్షురాళ్ళను సన్మానించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీతా మందిరంలో జరిగిన కోటికుంకుమార్చనలో క్లబ్ సభ్యులు దాదాపు 40 మంది పాల్గొన్నారు. స్థానిక ధన్గర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎలక్ట్రిక్ బెల్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ, ప్లేట్స్ వితరణ, వాటర్ ట్యాంక్ అందజేశారు.అలాగే మహిళా మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.నియో హెల్పింగ్ హాండ్స్ అనాధ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు ప్యాకెట్స్ పంచారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సదస్సును ఘనంగా నిర్వహించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సరస్వతి ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ధనగర్ వాడి పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు.వాసవి వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఫిలిం భవన్ లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించి ఇంజనీర్లను సన్మానించారు. ప్రకృతి పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను పెంచే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సీడ్ బాల్స్ ఆరువేలకు పైగా తయారు చేసి ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేసారు. బతుకమ్మ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యానికి నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ అంబేద్కర్ స్టేడియంలో వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలుగా మాడిశెట్టి ఉమాదేవి, ప్రధాన కార్యదర్శిగా ఎం స్వరూప బాధ్యతలు నిర్వహిస్తూ తమదైన సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

## మేదర సంఘానికి ఆర్ధిక సాయం చేసిన యుఫ్ టీవీ సీఈవో

వీణవంక అక్టోబర్ 27:(ప్రజాజ్యోతి)
వీణవంక మండల కేంద్రానికి చెందిన మధిర వెంకటేష్,వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కుచనపెల్లి రాజు మరియు కుల పెద్దల వెలసిన శ్రీ నరసింహస్వామి గుడి నిర్మాణానికి గతంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి 5000/- విరాళంగా అందజేశారని మా మేదర కులస్తులకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో మాకు చేదోడు



ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మేదర సంఘ ఆధ్వర్యంలో మేదర కులస్తులు నిర్వహించుకునే వినాయకుని నవరాత్రుల ఉత్సవాలు మరియు దేవి నవరాత్రులు అలాగే ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ పండుగలకు తమకు సౌండ్ బాక్స్ లకి ఆర్థిక సహాయం కావాలని యూఫ్ టివి,టూరిటో సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మేదర కులస్తులు అడిగినారు,తక్షణమే స్పందించి వారి అనుచరులచే 2,0000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని మేదర సంఘం కులస్తులకు అందజేశారు.మేదర కుల సంఘం జిల్లా కార్యదర్శి కుచనపెల్లి గణేష్ మాట్లాడుతూ గతంలో మా పంట పొలాలల్లో వాదోడుగా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పాడి ఉదయ్ నందన్ రెడ్డి మేదర కులస్తులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కూచిన పెల్లి రాజు,అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్,కూచిన పెల్లి గణేష్, కుమారస్వామి, సాంబయ్య,రాజమౌళి, సారయ్య, మల్లయ్య,రాములు, శనిగరపు రమేష్, మల్లయ్య,దసారపు లోకేష్,అశోక్,వంశీ, సంతోష్,తాళ్లపెల్లి కుమారస్వామి,తొట్ల రాకేష్,సిరిగిరి రాజశేఖర్, చందు,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతిక స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

### కౌశిక్ రెడ్డి ఇకనైనా హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టు.
### ఎన్నికల్లో ఇచ్చిన 1000కోట్ల హామీ ఏమైంది.
### బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు.

హుజురాబాద్, అక్టోబర్ 27,ప్రజాజ్యోతి :
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతికత,స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని




కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడుతూ రాజకీయపబ్బం గడుపుకుంటున్నాడని,శనివారం రోజున బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటల్లో నిజం లేదని ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వారు చేసిన అరాచకాలు,భాగోతాలు బయటకు తీస్తామని,హుజురాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ కొండాల్ రెడ్డి మార్కెట్ పదవిని అడ్డుపెట్టుకొని ఏమేం చేశాడో ప్రజలందరికీ తెలుసునని త్వరలోనే అవన్నీ బయటికి వస్తాయని హెచ్చరించారు.
హుజురాబాద్ నుండి ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి హైదరాబాద్ లోని కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులకు సంచులు మోస్తూ పనిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హుజరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి 1,000 కోట్ల రూపాయలు తీసుకువస్తానని ఆమె ఇచ్చి దానిని వదిలేసి వారంకు ఒక ప్రెస్ మీట్ పెడుతూ సంచలన వ్యాఖ్యలు చేస్తూ వైరల్ కావాలని ఉద్దేశంతో కేసీఆర్ కేటీఆర్ దగ్గర ఏదో పేరు సంపాదించాలని తన స్థాయిని దిగజార్చుకుంటున్నాడని ఎద్దేవా చేశారు..
ఇంకోసారి ప్రణవ్ బాబు పై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్,సొల్లు బాబు,నేరేళ్ళ మహేందర్ గౌడ్,కొలిపాక శంకర్,సందమల్ల బాబు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,తునికి రవి,గంటా కిరణ్ రెడ్డి,కె ఆర్ భిక్షపతి,యండి చాంద్ పాషా,పుల్ల రాధ,బుర్ర రేణుక,యండి రియాజ్,సొల్లు సునిత,శిలగాని లక్ష్మి,సునిత తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేపీసీ మండల అధ్యక్షుడుగా కలవాలా రాజేశ్వర్ రెడ్డి..

చిగురుమామిడి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల రెడ్డి జెఏసి మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కల్వల రాజేశ్వర్ రెడ్డి(గాగిరెడ్డిపల్లె),ఉపాధ్యక్షులుగా కరివేద మహేందర్ రెడ్డి(గునుకులపల్లే),ప్రధాన కార్యదర్శిగా మంకు శ్రీనివాస్ రెడ్డి(నవాబుపేట),వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐరెడ్డి చంద్రారెడ్డి,యూత్ అధ్యక్షులు గా తాటికొండ సందీప్ రెడ్డి(రేకొండ),గౌరవ అధ్యక్షులుగా చీల



లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి స్వామి రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రెడ్డి జేఏసీ నాయకులు తెలిపారు.రెడ్డిలకు హక్కుల సాధనకు కృషి చేస్తానని,రెడ్డి జేఏసీ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి,జిల్లా అధ్యక్షులు జున్నుతుల రాజారెడ్డి,ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏనుగు చుక్కారెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం జగన్నాథ్ రెడ్డి, గ్రామాల అధ్యక్షులు గడ్డం సురేందర్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,జగ్గారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,బాల్ రెడ్డి,నాగిని లక్ష్మారెడ్డి,శ్యామకూర సంపత్ రెడ్డి,కిష్టారెడ్డి,తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి నరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి,పీచు మల్లారెడ్డి, నారాయణరెడ్డి,పీచు ప్రభంజన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మధు సుధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని జర్నలిస్టులు డప్పుల కరుణాకర్, నరేష్ ల తల్లి దేవవ్వ ఇటీవలే గుండె సంబంధిత వ్యాధితో మరణించింది. కాగా ఆదివారం వేములవాడ, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, నాయకులు గొట్టే రుక్మిణి పెంతల శ్రీనివాస్, మానుక సత్యం, మల్యాల మనోజ్ దర్రా రవి, బండ సత్తయ్య, అజీమ్ పాషా, కర్ల రాజేశం తదితరులు ఉన్నారు.



# నవాబుపేట ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా గూళ్ళ కనకయ్య ఎన్నిక...

### ఐక్యతతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ..
### కనకయ్యను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన పలువురు...

చిగురుమామిడి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా గుల్ల కనకయ్య ఆదివారం ఎన్నికైనట్లు సొసైటీ అధ్యక్షులు గుళ్ల బాలయ్య తెలిపారు.ఆదివారం ముదిరాజ్ సంఘం భవనంలో ఎన్నికల నిర్వహించగా





కనకయ్య గెలుపొందినట్లు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన కుల సంఘం సభ్యులందరికీ కనకయ్య పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కనకయ్య పేర్కొన్నారు.ఎన్నికైన కనుకయ్యను పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.శ్రీ పెద్దమ్మతల్లి ఆలయం జాతరకు పూర్తవుతుందని, త్వరలోనే విగ్రహ ప్రతిష్టను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని సంఘం నాయకులు తెలిపారు. 210 మంది సభ్యులు ఉన్న ముదిరాజ్ సంఘానికి 4గుంటల స్థలంలో కమ్యూనిటీ భవనం నిర్మించామని,చుట్టూ ప్రహరీ గోడ కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ అధ్యక్షులు గుళ్ళ బాలయ్య, ఉపాధ్యక్షులు గూళ్ల వెంకటేశం,కార్యదర్శి పిల్లి కొమురయ్య, కుల సంఘం మాజీ అధ్యక్షులు కడారి రాజమౌళి,డైరెక్టర్లు గూళ్ళ బాలయ్య,గూళ్ల రవి,పొలవేణి, సంపత్,పిల్లి రమేష్,పిల్లి వేణు, పిల్లి శ్రీనివాస్ కుల సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి సరైన సౌకర్యాలు కరువు

### వైద్య సిబ్బంది కొరత తో రోగులకు తప్పని తిప్పలు
### హన్మకొండలోని మిషన్ ఆస్పత్రికి తరలింపు

హుజురాబాద్, అక్టోబర్27,ప్రజాజ్యోతి : హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో వంద పడకల ఏరియా ఆసుపత్రి సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతుంది. ప్రసవం కోసం ఓ గర్భిణి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లగా సౌకర్యాలు లేవని హనుమకొండ మిషన్ ఆసుపత్రికి పంపించారు...హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన దుబాసి వెన్నెల పురిటి నొప్పులతో అపస్మారక స్థితిలో డెలివరీ కోసం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి శనివారం సాయంత్రం వచ్చింది. ఈమె



క్రిటికల్ కేసుగా ఉందని, బిడ్డ ఎదుగుదల లేదని, సరైన సదుపాయాలు లేవని, వైద్యులు అందుబాటులో లేరని అక్కడి సిబ్బంది తెలిపారు. తల్లీబిడ్డ ఆరోగ్యానికి కూడా గ్యారెంటీ ఇవ్వలేమని చెప్పారు...దాంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని హన్మకొండలోని మిషన్ ఆస్పత్రికి వెళ్లారు. వెన్నెలకు సర్జరీ అవసరమని అక్కడి వైద్యులు తెలిపారు. అలాగే రక్తం కూడా అవసరం ఉంటుందని తొందరగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు సామాజిక సేవకులు జెన్ ప్యాక్ సాఫ్ట్వేర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ని ఫోన్ లో సంప్రదించారు. ఆయన తక్షణమే స్పందించి మిషన్ ఆస్పత్రి సూపరింటెండెంట్, సిబ్బందితో మాట్లాడి రక్తంతో పాటు ఇతర ఏర్పాట్లను తన అనుచరుల ద్వారా చేయించారు....దాంతో సర్జరీ సజావుగా జరిగి వెన్నెల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఏరియా ఆస్పతి సిబ్బంది బిడ్డ ఎదగలేదని చెప్పడంతో వారి అవగాహనా రాహిత్యానికి వెన్నెల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. గత వారం రోజుల క్రితమే గర్భిణీలకు ప్రసవం ఉదయం హాస్పటల్ కి వస్తే సాయంత్రం అయినా కూడా ప్రసవాలు చేయకపోయినా సంఘటన జరిగి స్థానికులు మండిపడిన విషయం మర్చిపోకముందే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరోసారి నిర్లక్ష్యం తో ప్రసవానికి వచ్చిన వెన్నెల పై చూపించారు.. హుజరాబాద్ ఏరియా ఆసుపత్రి పేద ప్రజలకు సరైన వైద్య సేవలు ఎప్పుడు అందిస్తారని స్థానికులు మండిపడుతున్నారు..
కాగా స్వార్థ రాజకీయాలు మానుకోవాలని జెన్ ప్యాక్ సాఫ్ట్వేర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ అన్నారు. వంద పడకల ఆసుపత్రిలో డాక్టర్లను, గుండె వైద్య నిపుణుడిని నియమించాలని కోరారు. అన్ని పార్టీల నేతలు పేద ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెటాలని సూచించారు...

## రైతుబంధు ఇవ్వడంలేదు..

కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని, వీధి లైట్లు సరిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వలేని, కొత్త వీధిలైట్లను నిధులివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రూ. 2500 మహిళలకు హామీ రాలేదని, పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇవ్వలేదన్నారు కిషన్ రెడ్డి. కాలేజీ విద్యార్థులకు స్కూటీలు సంస్థలకు ఆర్డర్ ఇవ్వలేదని, వితంతు, విద్యార్థులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ పెంచలేదని ఆయన మండిపడ్డారు. విద్యార్థులకు ఇస్తున్న రూ. 5 లక్షల భరోసా కార్డు, యువతకు నిరుద్యోగ భృతి సీఎం ఆలోచన చేయలేదన్నారు. అంతేకాకుండా..'రైతు బంధు రాబంధుల పాలైంది. కౌలు రైతులకు ఇస్తామన్న రూ. 15వేలు కౌలుకే ఇచ్చారని విమర్శించారు. విద్యార్థుల మెస్ చార్జీల పెంపుపై అతీగతీ లేదు. దళితబంధు ఉన్నదా? ఊడిందా? తెలీదు.. బీసీ బంధు ఎవ్వరూ



ఎత్తుకెళ్లారో తెలియదు. ఏ ఒక్క హామీ కూడా ఈ ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదు. ఇవన్నీ వదిలేసి మూసీ ప్రక్షాళనకు లక్షా యాభై వేట్ల కోట్లని ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు.. ఈ పది నెలల్లో అస్సలు ఎంత? వడ్డీ ఎంత చెల్లించారో చెప్పాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నూతన అప్పులెంత? బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయా? ఊడబీకారా? ఎన్ని పథకాలున్నాయి? ఎన్ని రద్దు చేశారు? కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏంటీ? వీటికి ఎంత ఖర్చు అవుతుంది? మిగతా ప్రభుత్వ ఖర్చులెంత, అభివృద్ధి పనులకెంత, రోడ్లు, పాఠశాలలు, హాస్టల్స్ నిర్మాణం, వంటివిషయాలు ఎలా అమలు చేస్తారు? దళితులు, మైనార్టీలు, యువత, రైతాంగంపై ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమాల నివేదిక ఏంటని నిలదీశారు?ఏ రకంగా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారు? ఏయే భూములు అమ్మాలనుకుంటున్నారు? మూసీలో భూములు ఎంతమేర అమ్ముతారు? లేదా ఆక్రమించుకుంటారా? ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంలో ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఆర్థిక పరిస్థితి భ్రష్టు పట్టించిందన్నారు. కాళేశ్వరం పేరుతో దోపిడీ చేస్తే కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పది నెలల కాలంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందన్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. ఫ్లాట్లు, ప్లాట్లు కొనే పరిస్థితి లేదన్నారు. పరిశ్రమల స్థాపన ఆగిపోయిందన్నారు. 10 నెలల్లో జరిగిన ఒప్పందాలు, అప్పులపైన, ప్రభుత్వ స్థిరాస్తులపైన, రాష్ర్ట ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దున్నపోతు ఈనిందంటే తాడు తెమ్మాన్నాడంటా? ఆలు లేదు చూలు లేదు నల్గొండకు నీరు వచ్చినట్లు అక్కడి రైతులను రెచ్చగొట్టారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదు. అన్ని రకాలుగా సాకారం అందిస్తామన్నారు. మూసీకి రిటైనింగ్ వాల్ కట్టి కృష్ణా, గోదావరి, అనంతగిరిలో పుట్టించి నీరు తీసుకువస్తారా? అని ప్రశ్నించారు. ఈ పనికి ప్రతీఒక్కరూ స్వాగతం పలుకుతారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గులేకుండా రైతులను, ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు దిగుతుందన్నారు. ఇంతవరకు డీపీఆర్, ఆర్థిక ఒప్పందాలు, సరైన ప్రణాళిక లేదన్నారు. ఇళ్లు కూలగొట్టినందుకే బీజేపీ వ్యతిరేకించిందన్నారు. మూసీ ప్రక్షాళనకు కార్యకర్తలంతా కూలీలతోపాటు కలిసిపనిచేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యం, చేతగానీ తనం, దుందుడుకు విధానం ప్రజలు అర్థం చేసుకోరని అనుకుంటే తప్పన్నారు. ఇప్పటికైనా రాష్ర్ట ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టండి. తెలంగాణ అవతరణకు పార్లమెంట్ లో బీజేపీ కీలక పాత్ర వహించిందన్నారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు సామూహికంగా దోచుకుంటుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఇద్దరూ కలిసి భ్రష్టు పట్టిందన్నారు. తెలంగాణను రక్షించుకోవాలసిన బాధ్యత ప్రజలపై, బీజేపీపై ఉందన్నారు. ఇందుకోసం బీజేపీ అన్నిరకాల పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్, పంటల బీమా లాంటి కేంద్ర పథకాలు ఏ రకంగా అమలు చేయబోతున్నారో? ఆరు గ్యారంటీలు ఏ రకంగా అమలు చేస్తారో? సమగ్రంగా శ్వేతపత్రం ప్రకటించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. పదేళ్లు కేసీఆర్ తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని మాట్లాడారని అన్నారు. అదే పల్లవిని సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుకున్నారని అన్నారు. బీజేపీ వచ్చాక రాష్ట్రాలకు ఇచ్చే నిధుల పద్ధతిని పాటిస్తున్నామని తెలిపారు. రివల్యూషనరీ ఫండ్ ను 32 నుంచి 42 శాతానికి పెంచామన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్ కు ఎంత ఇచ్చారో? హరీష్ రావు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కేంద్ర ప్రభుత్వం అదే విధానాన్ని అమలు చేస్తుంది తప్ప ఆ పాలసీని మార్చలేదని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా సమాచార హక్కు చట్టం - 2005 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి
- ఆర్టిఐ కమిషనర్లను నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం
- సెక్రటరియేట్ ను వేలాది మంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం
- సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ : అక్టోబర్ 27 : భారత దేశంలో అవినీతి అంతం కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పకడ్బంద్దీగా అమలు చేయాలనీ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం - 2005 అక్టోబర్ 12 న అమలోకి వచ్చిన రోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సు జరుపుకోవడం జరిగింది.సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది.ఈ సందర్భంగా



జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిర్భావ దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం మరియు సెక్రటేరియేట్ ను వేలాదిమంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ



కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ప్రజల చేత ఎన్నికైన రాజకీయ నాయకులను వారి సంపదను సమాచార హక్కు చట్టం క్రిందికి చేర్చాలని ప్రభుత్వంలో పని చేసే ప్రతి ఒక్కరి సమాచారం సమాచార హక్కు చట్టం లోకి ప్రభుత్వాలు తీసుకు రావాలని కోరారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సులో,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్, తెలుగు సినిమా హీరో కిరణ్ గారు,ఫిలిం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.ఆర్, %దీజీవీ% రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,గంగా ప్రియ రెడ్డి , ఎడ్ల అనిత రెడ్డి,ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంత్, సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, గాజుల వినయ్ కుమార్, గుండెల భాను ప్రసాద్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శిరామడుగు లక్ష్మణ్

బెల్లంపల్లి, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి) తాండూర్ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది సమావేశానికి బయ్యా మొగిలి అధ్యక్షతన నిర్వహించడం









జరిగినదిఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుమిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీ 2024వ తేదీనాటికి వంద సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒకటే అని వారు అన్నారు దేశంలో 100 సంవత్సరాల నుండి ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది పెట్టుబడిదారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వారు అన్నారు రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నించినా రానున్న రోజులలో బిజెపికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు అన్నారు మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పనిచేయాలని వారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు,అనంతరం సిపిఐ తాండూరు మండల నూతన కమిటీని ప్రకటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ ,మండల సహాయ కార్యదర్శులు మలిశెట్టి సత్యనారాయణ, నరాల ప్రహ్లాద్ ,ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల సాగర్ కోశాధికారిపట్టి శంకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదికౌన్సిల్ సభ్యులుగా 21 మంది కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగినది,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, కొండు బానేష్, బొంతల లక్ష్మీనారాయణ, ఆడెపు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ తిరుమల చారిటబుల్ ట్రస్ట్ మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి) బేల మండలంలోని సాంగిడి ఉన్నత పాఠశాలలో ఆదివారం





తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన మె గా ఉచిత వైద్య శిబిరానికి విశే షస్పందన లభించింది. సాంగిడి తో పాటు కొత్త సాంగిడి గ్రామా నికి చెందిన రోగులు శిబిరానికి బారులు తీరారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సందీ ప్ రెడ్డి, రంజిత్ కుమార్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ఇంద్రజ హాజరై 350 మందికి పైగా రోగుల కు గుండె, కిడ్నీ నరాలు, చిన్న పిల్లలకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.
అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లా డుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరా లు ఏర్పాటు చేసి పేదలకు సేవ లు చేయడం ట్రస్ట్ యొక్క ము ఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రతి మనిషిలో అనారోగ్య కార ణాల వల్ల అనేక సమస్యలతో సతమతమవుతున్న నేటి స మాజం కోసం చేయూతనివ్వ డం మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.బీపీ, షుగర్ లాంటి వ్యాధులకు సా ధారణమైన వైద్యంతో అనేక వ్యాధులను దూరం చేసుకోవ చ్చని తెలిపారు. శిబిరంలో రక్త పరీక్షల తో పాటు మందులు, రోగులకు ఉచితంగా పంపిణీ చేసినట్టు ట్రస్ట్ చైర్మన్ బండ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సా మ రుపేష్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందజే యడం అభినందనీయమన్నా రు.
గ్రామస్తుల తరపున కృతజ్ఞ తలు తెలుపుతున్నామన్నారు. అనంతరం వైద్య బృందానికి శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ట్రస్ట్ సభ్యులు వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ తో పాటు కమి టి సభ్యులు కుర్ర నరేష్, అను ముల ఉదయ్ కిరణ్, బండ సునీల్, సుమన్, సామల రవి, చంద్రకాంత్ రెడ్డి, భూషణ్, వై ద్య సిబ్బంది తో పాటు గ్రామస్తు లు నర్సారెడ్డి దయాకర్,పటేల్, సుధాకర్, వినోద్, ప్రవీణ్, జగదీ ష్ రెడ్డి, మంచికటి నవనీత్, సాయి,గణేష్,తదితరులు పాల్గొ న్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అక్టోబరు 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఇవాళ సాయంత్రం 5గంటలతో పూర్తయ్యాయి. మొత్తం 513 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. 31,383 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించగా.. వీరిలో అత్యధికులు పరీక్షలకు హాజరయ్యారు.

## త్వరలోనే ఎల్‌ఏసీ వద్ద భారత్, చైనా గస్తీలు మొదలు


చర్చల్లో సరిహద్దుల నిర్వహణ, స్థిరత్వంపై మాట్లాడతామన్నారు.చైనాతో చర్చల్లో పురోగతికి సైన్యం, దౌత్యబృందాల కృషే కారణమని జైశంకర్ పేర్కొన్నారు. దేశాన్ని రక్షించడం కోసం సైన్యం మన ఊహకు కూడా అందనంత కఠిన పరిస్థితుల్లో పనిచేస్తోందని కొనియాడారు. ఇటీవల ఒప్పందంతో కీలక ప్రాంతాలైన డెప్సాంగ్, డెమ్‌చోక్‌లో ఇరు దేశాలు బలగాల ఉపసంహరణ మొదలుపెట్టాయి. త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. కొత్త ఒప్పందం కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. మిగిలిన చోట్ల పరిస్థితులపై చర్చలు జరుగుతున్నాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ "అతి త్వరలోనే ఇరు దేశాల మధ్య మునుపటి తరహా సబంధాలు సాధ్యం కావొచ్చని భావిస్తున్నాను. దేనికైనా కొంతకాలం వేచి చూడాలి. వాళ్లు కూడా సర్దుకోవాలి కదా. దాదాపు నాలుగేళ్లుగా ఉద్రిక్తతలు కొనసాగాయి. సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కొంత సమయం అవసరమవుతుంది." అని జైశంకర్ సమాధానమిచ్చారు.





## హైదరాబాదులో క్రాకర్స్ షాపులో అగ్నిప్రమాదం..


టపాసులను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో హైదరాబాదులోని అబిడ్స్ పరిధిలో గల బొగ్గులకుంట వద్ద కూడా ఓ టపాసుల దుకాణం ఏర్పాటు చేయగా, షాక్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా దట్టమైన పొగలు, నిప్పురవ్వలు ఎగిసిపడడంతో స్థానికులు భయాందోళన చెందారు. ని బొగ్గులకుంటలో దీపావళి పర్వదినానికి పురస్కరించుకొని, మయూర్ పాన్ షాప్ సమీపంలో పారస్ క్రాకర్స్ దుకాణాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దీపావళి సమీపించిన సమయంలో భారీగా బాణసంచాలను విక్రయించేందుకు అంతా సిద్ధం కూడా చేశారు. అంతలోనే ఆదివారం రాత్రి ఒక్కసారిగా ధాం.. ధాం.. అంటూ భీకర శబ్దం షాపులో నుండి స్థానికులకు వినిపించింది. స్థానికులు అప్రమత్తమయ్యే క్రమంలోనే షాపులోని బాణసంచాలు ఒక్కసారిగా పేలాయి. దీనితో ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగ కమ్ముకోగా, భీకర శబ్దాలు, నిప్పు రవ్వలతో భయానకంగా మారింది. ఈ



మంటల ధాటికి పక్కనే గల తాజ్ టిఫిన్ సెంటర్ కు సైతం మంటలు వ్యాపించాయి. టిఫిన్ సెంటర్లో గల ఇరువురు మహిళలు దట్టమైన పొగలు, శబ్దకాలుష్యం ధాటికి అస్వస్థతకు గురికాగా, వెంటనే వారిని వైద్యశాలకు తరలించారు. అయితే స్థానికులు వెంటనే ఫైర్స్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. షాపులో గల బాణసంచా సామాగ్రి మొత్తం ఒక్కసారిగా పేలడంతో, మంటలను అదుపు చేయడం ఫైర్ సిబ్బందికి కష్టతరంగా మారింది. అయితే ఈ అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ అంటూ ఫైర్ సిబ్బంది తెలిపారు. ఇప్పటికే 5 ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది, స్థానికులను అప్రమత్తం చేసి అక్కడి నుండి పంపించి వేశారు. దీపావళి పర్వదినం రాకమునుపే బొగ్గులకుంట పరిధిలోగల స్థానికులకు అగ్నిప్రమాదం రూపంలో టపాసుల మోత మోగింది. పోలీసులు సైతం ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే చర్యలలో పాల్గొంటూ, స్థానికులను అప్రమత్తం చేశారు. కాగా ఈ అగ్ని ప్రమాదంలో ఎంత మేరకు ఆర్థిక నష్టం వాటిల్లిందో తెలియాల్సి ఉంది.

## దేశంలో పెరుగుతున్న పన్ను చెల్లింపుదారుల సంఖ్య

ఎస్‌బీఐ ఎకనామిక్ రీసెర్చ్ రిపోర్టులో ఈ విషయం వెల్లడైంది. ఈ నివేదికలో అసెస్‌మెంట్ సంవత్సరంలో రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆస్తులను ప్రకటించిన వ్యక్తులందరూ ఉన్నారు. %ూదీ×% ఎకనామిక్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, పన్ను వ్యవస్థలో నిరంతర మెరుగుదలల కారణంగా ప్రత్యక్ష పన్ను వాటా మొత్తం పన్ను ఆదాయంలో 56.7 శాతానికి పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 54.6 శాతంగా ఉంది. అలాగే ఈ సంఖ్య 14 ఏళ్లలో అత్యధికం. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు కార్పొరేట్ పన్ను వసూళ్లను అధిగమించాయి. అంతేకాకుండా, ఒక దశాబ్దంలో మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య కూడా 2.3 రెట్లు పెరిగింది. 2024 మదింపు సంవత్సరంలో మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య 8.62 కోట్లకు పెరిగింది. రూ.10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారికే అత్యధికంగా పెంపుదల ఉంది.దేశంలో మధ్యతరగతి విభాగం వేగంగా వృద్ధి చెందుతోందని నివేదికలో పేర్కొన్నారు. 2014 అసెస్‌మెంట్ సంవత్సరంలో రూ. 1.5 నుండి 5 లక్షల ఆదాయం ఉన్నవారు 2024 అసెస్‌మెంట్ సంవత్సరంలో రూ.2.5 నుండి 10 లక్షల ఆదాయ సమూహంలోకి వచ్చారు. అంతేకాకుండా మొత్తం పన్ను చెల్లింపుదారులలో మహిళా పన్ను చెల్లింపుదారుల సంఖ్య 15 శాతానికి పెరిగింది. ఐటిఆర్ ఫైలింగ్‌ల సంఖ్య ఏటా పెరుగుతోందని ఎస్‌బిఐ గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ తెలిపారు. అట్టడుగు ఆదాయ వర్గాల వారి కోసం పథకాలు రూపొందించి వారి ముందుకు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేసింది.ఇటీవల విడుదల చేసిన హురున్ ఇండియా రిచ్ లిస్ట్ ప్రకారం.. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారు. 2023 సంవత్సరంతో పోలిస్తే ఈ సంఖ్యకు 75 కొత్త బిలియనీర్లు చేరారు. ఈ జాబితాలో మొత్తం 97 మంది నగర ప్రజలు ఉన్నారు. ఈ సంఖ్య కూడా ఏటా పెరుగుతోంది. ఆదాయపు పన్ను రిటర్న్‌ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోంది. ఈ ఏడాది 7.3 కోట్ల మంది ఐటీఆర్ దాఖలు చేశారు. మార్చి 2025 నాటికి ఈ సంఖ్య 9 కోట్లు దాటవచ్చు.ఖూ





Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967